జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి   బుధవారం 6 ఆగస్టు 2025   సంపుటి : 15   సంచిక : 310   వెల: రూ.5   పేజీలు: 08   RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ

- సంక్షేమం, సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని
- పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం
- సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం
- మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది



**అమరావతి**

పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, - మిగతా3లో



## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి

- హజ్ యాత్రకు ఇప్పటి వరకు 2,222 దరఖాస్తులు
- మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ
- మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం

**అమరావతి**

రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం - మిగతా3లో

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

- మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం
- మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరిక
- 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది.
- ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్

2



## రాహుల్ వ్యాఖ్యలు సరైనవే

- ఇండియా కూటమి పార్టీల నేతలు!
- రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మందలించిన సంగతి తెలిసిందే.
- జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని
- రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది.
- రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారు



## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు

- ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే.
- దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉంది
- స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది.
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

## తప్పుడు సాక్ష్యాలతో కేసులు.. బాబు పాలనంతా అన్యాయమే

- న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు
- తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారు
- పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది
- న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు
- పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు
- న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం
- చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం



**తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం.. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ, తప్పుడు కేసుల్లో బాధితుల తరపున న్యాయవాదులు నిలబడాలన్నారు. న్యాయవాదుల సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు అంటూ హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్.. 'రాష్ట్రంలో ప్రత్యేకమైన - మిగతా3లో



## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

- వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడింది
- ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం
- రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించాం
- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

## మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తాం

- రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ
- ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయి
- రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం
- నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం

**విశాఖపట్నం**

రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. - మిగతా3లో



## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



- గ్రామంపై విరిగిపడిన కొండచరియలు..
- 60 మంది గల్లంతు
- మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి.
- గ్రామం మొత్తాన్ని తుడిచిపెట్టాయి. ఇళ్లన్నీ ధ్వంసమయ్యాయి.
- అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ముమ్మరం
- ఖీర్‌ఘడ్‌లో నీటి స్థాయిలు భారీగా పెరుగుతున్నట్లు ఉత్తరకాశీ పోలీసులు వెల్లడి

## యూపీఐ రికార్డు...

- ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది
- భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది



# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్

**డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని ధరలీ గ్రామంలో జరిగిన భారీ క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వరదలు వచ్చాయి. మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి. ఈ ఘటన ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో సంభవించింది, దీనివల్ల గ్రామంలో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన భయానక వీడియోలను భారత సైన్యం విడుదల చేసింది. ఆగస్టు 5 మంగళవారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలోని హర్సిల్ సమీపంలోని ధరలీ గ్రామంలో, ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో ఈ క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ధరలీ గ్రామం గంగోత్రీకి సమీపంలోని ఒక ముఖ్యమైన స్టాప్ఓవర్ గ్రామం, ఇక్కడ అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మరియు హోమ్‌స్టేలు ఉన్నాయి. ఈ ఘటన వల్ల భారీ వరదలు , మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల గ్రామంలోని ఇళ్లు, దుకాణాలు , రోడ్లు పూర్తిగా నాశనమయ్యాయి. 20-25 హోటళ్లు మరియు హోమ్‌స్టేలు వరదల్లో కొట్టుకుపోయాయని చెబుతున్నారు. అందులో పర్యాటకులు ఎంత మంది ఉన్నారు అన్నదానిపై ఇంకా సమాచారం లేదు. వంద మంది వరకూ ఉండవచ్చని అంటున్నారు. గ్రామంలోని అనేక ఇళ్లు, దుకాణాలు, మౌలిక వసతులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత సైన్యం సూర్య కమాండ్ స్థానికులు రికార్డ్ చేసిన వీడియోలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. భారత సైన్యం ఐబెక్స్ బ్రిగేడ్, హర్సిల్‌లోని సైనిక శిబిరం నుంచి వెంటనే బయలుదేరి, ధరలీ గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్స్ ప్రారంభించింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ నుంచి 16 మంది సభ్యుల బృందం , 12వ బెటాలియన్ నుంచి మరో బృందం రెస్క్యూ కార్యకలాపాల కోసం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు 60 మందికిపైగా గల్లంతు అయ్యారని.. పేర్కొంటున్నారు. వీరిలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో తెలియలేదు. ఉత్తరకాశిలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్ గఢ్ నీటి మట్టం పెరగడం వల్ల, ధరాలిలో అపారనష్టం వాటిల్లిందని.. దీంతో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్, సైన్యం, ఇతర విపత్తు ప్రతిస్పందన బృందాలు సంఘటన



స్థలంలో సహాయ కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయని.. ఉత్తరకాశి పోలీసులు తెలిపారు. ఉత్తరకాశిలో క్లౌడ్ బరస్ట్ సంఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆందోళన వ్యక్తంచేశారు. "ఉత్తరకాశిలోని ధరాలిలో క్లౌడ్ బస్ట్ సంఘటన గురించి నాకు సమాచారం అందింది? మేము ప్రజలను రక్షించడానికి కృషి చేస్తున్నాము. జిల్లా యంత్రాంగం అధికారులతో మాట్లాడాను." అని పుష్కర్ సింగ్ ధామి అని పేర్కొన్నారు. ఏపీలోని తిరుపతిలో ఉన్న ఆయన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. "ధరాలి (ఉత్తరకాశి) ప్రాంతంలో మేఘావృతం కారణంగా భారీ నష్టం సంభవించిందనే వార్త చాలా విచార కరం.. బాధాకరం. వాఆఖీఈ, ఔఆఖీఈ, జిల్లా యంత్రాంగం, ఇతర సంబంధిత బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నాయి. ఈ విషయంలో, నేను సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నాను.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ నుంచి మూడు బృందాలు, యు రెండు అదనపు బృందాలు షాస్త్రధర్ ఎయిర్‌స్ట్రిప్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఈ ఘటనను "అత్యంత బాధా కరం" అని స్పందించారు. రెస్క్యూ కార్యకలాపాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు చీలో పోస్ట్ చేశారు. ఆయన సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం ధామితో ఫోన్‌లో మాట్లాడారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 10 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది

# కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మహిళా సైనికురాలు

**చెన్నై:** ఓ మహిళా సైనికురాలు కన్నీరుమున్నీరలయ్యేలా విలపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'తాను దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తుండగా.. తన ఇంట్లో దొంగతనం జరిగిందని వాపోయారు. అగంతకులు తన పెళ్లికోసం కొనుగోలు చేసిన బంగారంతో పాటు ఇతర ఖరీదైన వస్తువులు దోచుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తమిళనాడులోని నారాయణపురం గ్రామానికి చెందిన కళావతి జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా.. జూన్ 24న నారాయణపురం తన గ్రామంలోని ఇంట్లో దొంగతనం జరిగింది. ఇదే విషయాన్ని కన్నీటి పర్యంతం అవుతూ ఓ వీడియో తీశారు. ఆ వీడియోలో వ్యవసాయం నిమిత్తం నాతల్లిదండ్రులు పొలానికి వెళ్లారు. ఆ సమయంలో అగంతకులు నా ఇంటి తాళం పగలగొట్టి, నా పెళ్లి కోసం దాచుకున్న ఆభరణాలన్నీ దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజైన జూన్ 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు.



కానీ జూన్ 25న ముఖ్యమంత్రి భద్రతా విధుల్లో ఉన్నారని ఎవరూ దర్యాప్తుకు రాలేదు. తర్వాత వేలిముద్రలు సేకరించి జూన్ 28న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు'అని కళావతి వీడియోలో పేర్కొన్నారు. ఆ వీడియో వైరల్‌గా మారింది. సైనికురాలి వీడియోను తమిళనాడు బీజేపీ నేత అన్నామలై షేర్ చేస్తూ డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని కాపాడే సైనికురాలి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అయితే,ఆ వీడియోపై వెల్లూరు జిల్లా పోలీసులు స్పందించారు. జూన్ 24న కళావతి తండ్రి కుమారసామి తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, కళావతి పెళ్లి కోసం పక్కన ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, రూ. 50,000 నగదు, ఒక పట్టు చీర దొంగతనం జరిగింది. జూన్ 25న భారతీయ న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, వేలిముద్రల నమూనాలు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించామని పోలీసులు తెలిపారు. అనుమానితుల సెల్‌ఫోన్ కాల్ డేటా రికార్డులను తిరిగి పొందడానికి వారు టవర్ డంప్ టెక్నాలజీని కూడా ఉపయోగించారు. జూన్ 29న, ఫిర్యాదుదారుడు తన ప్రకటనను సవరించి దొంగిలించబడిన ఆభరణాల బరువు 22.5 తులాలని చెప్పినట్లు తెలిసింది. ఈ వివాదంలో నిజమెవరిదో తేలాలంటే, విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ



అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది.

రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

# ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

**కీవ్:** రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయని వ్యాఖ్యానించారు. వీరందరిపై తమ సైన్యం పోరాటం చేస్తోందని జెలెన్‌స్కీ చెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా ట్విట్టర్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి. ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు. చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్తాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా దేశ దళాలు గుర్తించాయి. ఇందుకు ఉక్రెయిన్ సైన్యం నుంచి ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే, వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. మరోవైపు.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ ఖండించింది. ఆయన ఆరోపణలు నిరాధారమైనవి అం టూ పాక్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెలెన్‌స్కీ ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో వీటిపై తగిన



ఆధారాలు చూపించేందుకు ఉక్రెయిన్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇక, ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున చైనా పౌరులు పాల్గొంటున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే, వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది. మరోవైపు.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించింది. రష్యాకు ఆయుధాలను, సైనికులను పంపిస్తోంది.

## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం? రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా




అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023-24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024-25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

## యూపీఐ రికార్డు...

**ముంబై :** జిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావాదేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా, వాటి మొత్తం విలువ రూ. 25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు. యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్నప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థలు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తుదిశ్వాస



విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా ఆయన పనిచేశారు. ఆయన జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలోనే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ఆ తర్వాత ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. తర్వాత అక్టోబర్ 2022 వరకూ మేఘాలయ గవర్నర్‌గా పని చేశారు. సత్యపాల్ మాలిక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కిష్టార్‌లోని కిరు జలవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రం టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కోసం పటేల్ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన ఫైల్‌ను ఆమోదించేందుకు రూ. 300 కోట్లు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు..
# బాబు పాలనంతా అన్యాయమే

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఉన్నాయి. న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు. అడకపోతే అమ్మైనా అన్నం పెట్టదు. కోరకపోతే దేవుడైనా వరం ఇవ్వడు. పిటిషన్ వేయకపోతే, మీరు వాదనలు వినిపించకపోతే న్యాయం కూడా దక్కదు. న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం. చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. తమకు వ్యతిరేకులని తెలిస్తే చాలు జైళ్లలో వేస్తున్నారు. నీచమైన సంస్కృతిని మనం చూస్తున్నాం.

**బెదిరింపులతో తప్పుడు కేసులు..**

ఒక మనిషిని జైల్లో పెట్టడం అంటే వారి పరువు, ప్రతిష్టలతో ఆడుకోవడం. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. తప్పుడు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో నడిపిస్తున్నారు. ప్రలోభాలు పెట్టి, బెదిరించి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా కేవలం తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఇలాంటి పరిస్థితులు చూస్తున్నాం. బాధితుల తరపున న్యాయవాదులు నిలబడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులుగా మీ బాధ్యతలు మరింత పెరిగాయి. ఈ సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు. మన ప్రభుత్వం హయాంలో మనం అనేక రకాలుగా న్యాయవాదులకు తోడుగా నిలిచాం. లా నేస్తం పేరిట న్యాయవాదులకు అండగా ఉన్నాం.

**అట్టడుగు వర్గాలకు తోడుగా నిలిచాం.**

జీపీలు, ఏజీపీల్లో అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చాం. న్యాయవాదుల సంక్షేమ నిధికోసం రూ.100 కోట్లు



కేటాయించాం. ఇన్సూరెన్స్ కోసం 1/3 వాటాగా మన ప్రభుత్వమే ఇచ్చింది. ఇన్ని రకాలుగా మనం న్యాయవాదులకు మేలు చేశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాదిరిగా న్యాయవాదులను కూడా మోసం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానివి అన్నీ అబద్ధాలు, మోసాలే. అన్ని రంగాల్లో తిరోగమనమే. లా అండ్ ఆర్డర్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పురోగతి, అభివృద్ధి అన్నవి కనిపించడం లేదు. అవినీతి విచ్చలవిడిగా ఉంది.

**పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు..**

జగన్ 2.%ా%లో మీ అందరికీ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకి పనిచేసే వారికి డేటాబేస్ పెడుతున్నాం. దీని ఆధారంగానే వీరికి గుర్తింపు ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకోసం ఎవరు పనిచేస్తారో, వారికి ప్రాధాన్యత ఉంటుంది. మరి కొద్ది రోజుల్లో యాప్ కూడా విడుదల చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా.. ఆ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. తన దగ్గరున్న ఆధారాలను, సాక్ష్యాలను యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆటోమేటిక్‌గా ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలోకి వస్తాయి. అన్యాయాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టించిన వ్యక్తికి కూడా అర్థం కావాలి.

**లిక్కర్‌లో భారీగా అవినీతి..**

లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉంది. ఎంఆర్‌పీ రేట్లకు మించి అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలోనూ వీధికి ఒక బెల్టుషాపు ఉంది. బెల్టుషాపులకూ వేలం వేస్తున్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూములు నడుపుతున్నారు. అక్కడ కూడా ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా అమ్ముతున్నారు. ఉచిత ఇసుక పేరిట దోపిడీ చేస్తున్నారు. ఉచిత ఇసుక ఎవరికి చేరుతోంది?. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారు.

**అమరావతిలో కమీషన్ దందా..**

అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతోంది. చదరపు అడుగుకు రూ.4వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయి. అమరావతిలో చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. మనం రూ. 2.49లకు పీపీఏ చేసుకుంటే, దానిపై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రూ.4.60 పైసలకు పీపీఏ చేసుకుంటున్నారు. అవినీతికి అంతులేకుండా పోయింది. నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్, మైనింగ్, పరిశ్రమలు నడపాలన్నా.. కమీషన్లు ఇవ్వాల్సిందే. పోలీసులు దగ్గరుండి వీటికి సహకరిస్తున్నారు. కళ్ల ముందే కరప్షన్ కనిపిస్తోంది అని ఆరోపించారు.

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు.



గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి అని సీఎం సూచించారు. ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్దంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా అని ముఖ్యమంత్రి అన్నారు.

# ఆపరేషన్ కుంకీ సక్సెస్

**తిరుపతి :** రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం.

## మరింత కొత్తగా..
## వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు తెలిపారు.

**పంపిణీ ఇలా...**

మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

**అమరావతి:** అమరావతిలో పనులు జరగట్లేదని అసత్యప్రచారం చేసే వాళ్లు .. వచ్చి కళ్లతో చూడాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సూచించారు. రాజధాని అమరావతిలో వివిధ కాలువల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడిందని వెల్లడించారు. ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సింగపూర్‌లో ఉన్న అత్యున్నత నిర్మాణ ప్రమాణాలు ఇక్కడ అమలు చేస్తామని వెల్లడించారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతుల సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## అందుకే ఆరాటపడుతున్న జగన్



**గుడివాడ, ఆగస్ట్ 05:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతే కానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. 2024లో జగన్ నుండి.. ఏపీ ప్రజలు విముక్తి పొందారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే.. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు కోరుకుంటారని వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని భావనతో.. రాష్ట్రంలో అశాంతి, అరాచకం సృష్టిస్తున్నారంటూ వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా? అంటూ వైఎస్ జగన్ ఈ సందర్భంగా నిలదీశారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు పెడన, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లోని కాలువలు, లాకులకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా గ్రామస్తుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి నిమ్మల వెంట పెడన,గుడివాడ ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము ఉన్నారు.

## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి



-మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని, ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హాజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2,222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను సకాలంలో తీసుకోవాలని వక్ఫ్ బోర్డు సిఈవో కు మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మైనారిటీ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు.


## సంపాదకీయం

# ఆ ఒక్కటీ నేర్చుకుంటే..?

# ఏఐతో నో రిస్క్!

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు.. న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు. నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి. ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా పాత్ర



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హెూం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హెూదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హెూం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకు రావాలను కుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా (2004-2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009-2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేక పోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేక పోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేక పోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలి లోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హెూం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హెూం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్య నాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు. కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హెూం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు.

# అణ్వాయుధాలు విశ్వశాంతికి విఘాతమా?



రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగష్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన "లిటిల్ బాయ్" అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారిపోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియోధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై "ఫ్యాట్ మ్యాన్" అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున "హిరోషిమా దినం" పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది. "మాన్‌హట్టన్ ప్రాజెక్టు"లో భాగంగా వాడిన 'లిటిల్ బాయ్' అనబడే యురేనియం గన్-టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన 'ఫ్యాట్ మ్యాన్' అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది. అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణుశక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్ప మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

# డేటా ఎంట్రీ కోసం ఇచ్చిన మొబైల్స్ సక్రమంగా పనిచేయడం లేదు..

**సమాచారం నమోదు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న అంగన్వాడీలు..**

**మాకు పని భారాన్ని తగ్గించి వేతనాలు పెంచాలని అంగన్వాడీలు డిమాండ్..**




**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వ హయంలో అంగన్వాడీలకు డేటా ఎంట్రీ కోసం ఇచ్చిన మొబైల్స్ సక్రమంగా పనిచేయడం లేదని, సమాచారం ఎంట్రీ చేయడంలో ఇబ్బందులకు గురవుతున్నామని రాయచోటి ప్రాజెక్ట్ అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పని భారం పెరిగిపోతుందని ఆశా వర్కర్లకు అప్పజపాల్సిన పనులను కూడా అంగన్వాడీలకు అప్పగిస్తూ పనిబారం మోపుతున్నారని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలకు జీతాలు పెంచాలని మూడు నెలల పాటు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు మా ధర్నా టెంట్ల దగ్గరికి వచ్చి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ యొక్క హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగనవాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నాయకులు విఫలమవుతున్నారు అన్నారు. వెంటనే అంగనవాడీల పని భారాన్ని తగ్గించి అంగన్వాడీల జీతాలు పెంచి హామీలు నెరవేర్చి గతంలో ఇచ్చిన మాటను తెలుగుదేశం పార్టీ నాయకులు నిలబెట్టుకోవాలన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి వెంటనే

**డిఆర్ఓ వెంకటనారాయణమ్మకు జర్నలిస్టులు అందరు కలిసి వినతి పత్రం అందజేత**





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 05 కర్నూలు** కూటమి ప్రభుత్వం వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, హెల్త్ కార్డు సమర్థవంగా అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ముందు ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డీఆర్వో వెంకట నారాయణమ్మ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొండప్ప నాగరాజ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రంగా చెన్నయ్య సురేషు దస్తగిరి తిరుపాలు జాకీర్ హుస్సేన్ పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని: సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసీ పార్టీలు ధర్నా




**గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తూ ఆలూరు రోడ్డులోని విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు,సిపిఐ హ్యాపీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలకు లొంగి గత వైసిపి ప్రభుత్వం కార్పొరేట్ అధినేత అదానీ కంపెనీలకు 25 ఏళ్లు పాటు ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుందని,దీంతో గత ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిన నేడు కూటమి ప్రభుత్వం మాత్రం అదానీని వదులుకోలేదని విమర్శించా రు.అదానీకి ఇచ్చిన ప్రాజెక్టులను కొనసాగిస్తూ ప్రజలకు విద్యుత్ భారాలు వేసేలా నిర్ణయాలు చేసి ఆ ఒప్పందాలను ముందుకెసుకు వెళ్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే అదాని స్మార్ట్ మీటర్లు ప్రజలకు బలవంతంగా కట్టబెడుతున్నా రని ఈ విధానాన్ని సిపిఎం, సిపిఐ,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ప్రజలపై భారాలు వేసే ఈ నిర్ణయాలను వ్యతిరేకించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాము రాయల్, నాయకులు కుల్లాయప్ప రామాంజనేయు లు దేవేంద్ర దౌల నూర్ భాషా, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్,కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు షబ్బీర్, చంద్రశేఖర్, అబ్దుల్లా, ఓబులేసు, సూరి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకు లు భాషా, జిలాన్, సత్తార్, నారాయణ మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..



**పాతపట్నం ఆగస్టు 05 ప్రజా జ్యోతి న్యూస్** ప్రభుత్వాలకు ప్రజలకు వారిదిలా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పాతపట్నం తాలూకా అధ్యక్షుడు పోలాకి వెంకటరమణ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్స్ దే ను పురస్కరించుకుని మంగళవారం పాతపట్నం మండల రెవెన్యూ కార్యాలయం లో రెవెన్యూ అధికారి నందిగాం ప్రసాదరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీలు నీటిపై రాతలుగా మిగిలిపోయాయన్నారు. తక్షణమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జర్నలిస్టుల యూనియన్లను అక్రిడేషన్ కమిటీలోకి తీసుకొని ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించాలని, జర్నలిస్టులకు బీహార్ ప్రభుత్వం లాగా పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం తాలూకా అధ్యక్షుడు పోలాకి వెంకటరమణ, మండల అధ్యక్షుడు రావాడ అశోక్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుడిమెట్ల శ్రీనివాసరావు కే.రవికుమార్, కొంచాడా కృష్ణ భగవాన్, రొక్కం శ్రీధర్, సంతోష్ కుమార్ పట్నాయక్, రౌతు రాజేష్ కుమార్, బి. షణ్ముఖరావు, లండ.అప్పన్న, శేఖర్, కుంచాడ. బాలకృష్ణ, కోట్ని .శ్రీనివాసరావు, రమేష్ నాయుడు, ఎన్.నరేష్, కే.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ క్యాంటీన్ ని ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు .ఈ రోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనం స్వీకరించారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు గత ఎన్నికల అన్నంతరం ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభించి ప్రతి మంగళవారం నిర్విరామం గా కొనసాగిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో ,మాధపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు,గంధం శ్రీను, కనకరాజు ,శ్రీమన్నారాయణ కాయల మణికంఠ, పాలెం బాబీ,అంకం ఓం, సత్తి సోమరాజు, అడబాల వీరబాబు, ముత్యాల వెంకట రాజు, డ్రిల్ల్ మాస్టారు, ఇతరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థిగా కృష్ణారెడ్డి సీఈఓ కు బీఫామ్ పత్రం అందజేత




**సిద్ధవటం ఆగస్టు( 5 ప్రజా జ్యోతి న్యూస్ )**రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే పార్టీ నిర్ణయించిన మేరకు మంగళవారం ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థిగా మంటపం పల్లి చెందిన ముద్దుకృష్ణారెడ్డి తో కడప జెడ్పీ సీఈవో కు టిడిపి బి ఫారం పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమ్మూర్తి జగన్మోహన్ రాజు టిడిపి నేతలు కోమరావెంకట నరసయ్య హరి ప్రసాద్ బొడ్డే వెంకటరమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో విద్యార్థికి 85 వేల రూపాయల విలువగల ల్యాప్ టాప్ అందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఆగస్టు అయితే (ప్రజా జ్యోతి):**సూపరి పాలనలో తొలి అడుగు –డోర్ టు డోర్ కాయక్రమం లో భాగంగా గుంతకల్లు మండలంలోని బుగ్గసంఘాల గ్రామంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణస్వామి పర్యటించినప్పుడు ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వై.సుబ్బన్న తన కుమార్తె వై.శ్వేత బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతుందో అని నిరుపేదలం కావడంతో ల్యాప్ టాప్ కొనలేకపోతున్నామని సహాయం కోరగా మంగళవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన సొంత నిధులతోఆ అమ్మాయికి 85 వేల రూపాయల విలువగల ల్యాప్ టాప్ ను విరాళంగా అందించి ఉన్నంత చదువులు చదువుకుని మంచి ఉద్యోగం తెచ్చుకోవాలని తెలియజేశారు.ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ద

## 5 లక్షల 10 వేలు పలికిన తలనీలాల వేలంపాట



**సిద్ధవటం ఆగస్టు 05( ప్రజా జ్యోతి న్యూస్ )** సిద్ధవటం మండలం వన్ తాటిపల్లి పంచాయతీలో నీ లంకమల అభయ అరణ్యంలో వెలసిన నిత్యపూజస్వామి ఆలయానికి సంబంధించి భక్తులు సమర్పించు తలనీలాల ప్రోగు హక్కు కొరకు మంగళవారం ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్, దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్దన్ ల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.01 సెప్టెంబర్ 25 నుండి 31 ఆగస్టు 26 తేది వరకు విడిదినాలు (కార్తీకమాసం-2025 మరియుమహాశివరాత్రి- 2026 మూడు రోజులు మినహాయించి) తలనీలాలకు ప్రోగు హక్కు కొరకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలు సిద్దవటంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించారు.ఈ వేలంపాటకు జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి పాటదారులు పాల్గొనగా అందులో కమలాపురం కు చెందిన వ్యక్తి 5.10 లక్షల రూపాయలు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారని గత ఏడాది తలనీలాల వేలంపాట ద్వారా 2,82,000 రాగా ఈ ఏడాది 5,10,000 పలికింది. దీంతో ఈసారి 2,28,000 అదనపు ఆదాయం రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్ర ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ఎస్సై రవీంద్రబాబు



**లక్కిరెడ్డిపల్లి ఆగస్ట్ 06 ( ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థి విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి ఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్వ భారతి పాఠశాల నందు ట్రైనీ ఎస్.ఐ. సుష్మితతో కలిసి ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. రవీంద్ర బాబు మాట్లాడుతూ ఎక్కడైనా ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే స్కూల్ మేనేజ్మెంట్ దృష్టికి కానీ పోలీసు వాళ్లకు కానీ తెలియజేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మగపిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపునప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడైనా త్రిబుల్ రైడింగ్ చేసినట్టు తమ దృష్టికి వస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం ట్రైనీ ఎస్.ఐ. సుస్మిత మాట్లాడుతూ ఎక్కడైనా ఎవరైనా ఆడపిల్లలను ఏడిపించడం , ఆటపట్టించడం లేదా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు వయస్సు పూర్తి కాకముందే పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య కరెస్పాండెంట్ కె.రఘునాథరాజు హెడ్మాస్టర్ రవీంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు , పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు వెల్దుర్తి ప్రాజెక్టు పరిధిలో వెల్దుర్తి 3.5 వ సూదపల్లెగ్రామంలో 1.2 వ అంగన్వాడి సెంటర్లలో

వెల్దుర్తి సిడిపిఓ లుక్ సార్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 05** వెల్దుర్తి సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన అతిముఖ్యమైన విషయాలు తెలిపారు గర్భవతులైనప్పటినుండి ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి రోజు తీసుకున్న ఆహారంలో పుందుకూర పాలకూర బొచ్చలకు మంచి కూరగాయలు ప్రతిరోజు తీసుకోవాలి అందువలన ఐరన్ శాతం పెరుగుతుంది గర్భం దాల్చినప్పటి నుంచి మంచి పోషకాహారం తీసుకుంటే కాన్పు అయ్యేటప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదుతల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు శిశు జన్మించిన మొదట తల్లుపాలు తాపించాలి తల్లిపాలలో ప్రోటీన్స్ ఐరన్ ఉంటాయి కాబట్టి రోగనిరోగ శక్తి పెరుగుతుంది పుట్టిన శిశువుకి తల్లిపాలే మొదటి టీకా బాలింతలకు గర్భవతుకు తెలియజేసింది వెల్దుర్తి పట్టణం 3



సెంటర్ 5వ సెంటర్ తల్లిపాల వార్షికోత్సవం జరిపారు అంగన్వాడి టీచర్స్ ఈదమ్మ. సరస్వతి షమినా రేణుక సంధ్య




ఆశ వర్కర్స్ హెల్పర్స్ సూదేపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ సాలమ్మ రమణమ్మ అంగన్వాడి హెల్పర్స్ బాలింతలు గర్భవతులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు

# గా సురేఖనుహాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుంటున్న

**రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి గారు**

**వీరబల్లి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** వీరబల్లె మండలం దిగురాచపల్లికి చెందిన విలేజ్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తున్న %మీనూ% సురేఖ అనే ఉద్యోగస్తురాలు విధుల నిమిత్తమై దిగురాచపల్లి సబ్ సెంటర్ వద్ద సర్వీసులు అందిస్తూ ఉండడం జరిగినది. బిల్డింగ్ మరియు ఫ్లోరింగ్ సరిగా లేని కారణంగా కింద పడడం జరిగినది. కాలు బెనకడంతో హుటాహుటిన వీరబల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు తరలించడం మెరుగైన చికిత్స కావాలన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి పరామర్శించడం జరిగినది. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి అధికారులను అప్రమత్తం చేసి విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనం చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉండడం గమనించి త్వరితగతిన పూర్తి చేసి వారికి బిల్డింగ్ అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది. ప్రాణాలు కాపాడాల్సిన



వైద్యులకే ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరం అని ఎంపీపీ గారు తెలియజేశారు.ఎంత వీలైతే అంత త్వరగా బిల్డింగ్ మరమ్మతులు పూర్తి చేసి వారికి అందించవలసిందిగా ఎంపీడీవో గారిని మరియు ఏఈ గారిని ఆదేశాలు ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో ఎంపీపీ గారితో పాటు ఇంచార్జ్ ఎంపీడీవో బసి రెడ్డి గారు మరియు మండల పంచాయతీరాజ్ నాగూర్ భాష గారు వైద్యాధికారి డాక్టర్ మనీషా గారు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

జిల్లా స్థాయి సమావేశలో జిల్లా అధ్యక్షుడు సగిలి గురప్ప

**వైయస్సార్ కడప జిల్లా ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ సమావేశం కడప నగరంలోని స్థానిక బిఎస్పి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీ రామ్ వరకు చరిత్రను బోదించాలని సూచించారు. కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు



బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఇన్చార్జి బాలచంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర జిల్లా కార్యదర్శి రవికుమార్ జిల్లా కోశాధికారి పలుకూరి ఏసోబు ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 19 నుంచి పి4 అమలుకు ప్రభుత్వ నిర్ణయం

**ఉద్యమ స్ఫూర్తితో పి 4 అమలుకు కృషి చేయాలి**
**పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు అవసరమైన తోడ్పాటు అందించాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** ఈ నెల 19 నుంచి పి4 అమలుకు ప్రభుత్వ నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పి4 (ప్రభుత్వ-ప్రైవేటు- ప్రజల-భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మెరుగైన తోడ్పాటు ఇచ్చేందుకు ఉద్యమ స్ఫూర్తితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి పి4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల-భాగస్వామ్యం) కార్యక్రమంపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి పి4 (ప్రభుత్వ-ప్రైవేటు-ప్రజల- భాగస్వామ్యం) కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మార్గదర్శులుగా నమోదైన వారు బంగారు కుటుంబాల అవసరాల మేరకు చేయూతను ఇవ్వడం ద్వారా వారు జీవితంలో ఇంకా ముందుకు రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 250 మంది బంగారు



కుటుంబాలకు చేయూత ఇవ్వడానికి తాను కూడా మార్గదర్శిగా నమోదు కావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రపంచంలో తలసరి ఆదాయంలో తెలుగు వారు ప్రథమంగా ఉన్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 19 నుంచి పి4 అమలుకు నిర్ణయించడం జరిగిందని ఇందుకు సంబంధించి మార్గదర్శకాలను, విధివిధానాలపై ఒక బుక్లెట్ రూపొందించడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేది నాటికి పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా అనుసంధానం చేయడం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు జిల్లాలో ఈ నెల 19 నుంచి పి4 అమలును ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం బంగారు కుటుంబాలుగా నమోదైన వారికి చేయూతను ఇవ్వడం కోసం ఆగస్టు 15లోగా మార్గదర్శకుల నమోదు పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటీర్ గానే జరగాలన్నారు. ఎవరిని బలవంతం చేయవద్దని... సహాయం చేయాలనే మనసున్నా సమయం లేని వారు ఉంటారని, మనసున్న వారు, మానవత్వం కలిగిన అలాంటి వారిని గుర్తించి పి4 వేదిక ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలను జారీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోనం శెట్టి రవీంద్రకు నివాళులర్పించిన మంత్రి సోదరుడు నియోజకవర్గపు యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రామాపురం ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రామాపురం మండలం సరస్వతి పల్లెకు చెందిన టిడిపి కార్యకర్త బోనం శెట్టి రవీంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం టిడిపి కార్యకర్త బోనం శెట్టి రవీంద్ర మృతదేహానికి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు తెలుగుదేశం పార్టీ, మండిపల్లి కుటుంబం మీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు ఆయన వెంట తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి**

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేష్ జన్మదినం సందర్భంగా కాట్రావులపల్లి యూత్ మరియు రాజేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. బ్లడ్ క్యాంప్ అనంతరం కాట్రావులపల్లి యూత్ ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ఎన్ఆర్ఐ రాజేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ జన్మదిన సందర్భంగా యూత్ ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని, అన్ని దానాల కంటే రక్తదానం ఒక మనిషి ప్రాణాన్ని నిలబెడుతుందని అన్నారు, ఈ సందర్భంగా కల్లేపల్లి రాజేష్ సేవా కార్యక్రమాలను రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన సతీష్, నల్లల శివ, కాట్రావులపల్లి ప్రసాద్, సుంకర శ్రీను, అడబాల వీరబాబు, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, కురుమళ్ళ నాగేశ్వరరావు గంధం శ్రీను, కనకరాజు తదితరులు పాల్గొన్నారు



## రుణ ప్రణాళికలపై స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పించాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బండి సత్యనారాయణ**



**వీరబల్లి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రుణ ప్రణాళికలపై స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పించాలనిజిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బండి సత్యనారాయణతెలిపారు.మంగళవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుచు ప్రతి మహిళ తమ జీవనోపాదుల ఏర్పాటుకు ఎంత ఋణం కావాలి, ఎప్పుడు కావాలి అను వివరాలు యాప్ లో బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయడంజరుగుతుందన్నారు.ఈవివరాలు సంభందించిన బ్యాంక్ మేనేజర్ లాగిన్ కు వెళుతుందన్నారు.సంఘం ద్వారా తీసుకొనే అన్ని లావాదేవీలు ఆన్లైన్ ద్వారానే వెలుతాయన్నారు.మండలంలోని అన్ని స్వయం సహాయక సంఘాల సమావేశలు, పుస్తక నిర్వహణ సక్రమంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు గంగార్జున, వెంకటరమణ, లీగల్ కో ఆర్డినేటర్ ఆనంద్ బాబు, స్థానిక ఏపీయం ఖాదర్ వలి, సీసీలు కృష్ణయ్య, సుధాకర్, గంగాధరం,నాగేంద్ర, గ్రామ సమాఖ్యల సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## రాయచోటి మదనపల్లి రోడ్డు మీద డ్రైనేజీ లీక్ స్థానికులకు ముట్టడుతున్న సమస్యలు

**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రాయచోటిలోని మదనపల్లికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో గత పది రోజులుగా డ్రైనేజీ నీరు లీక్ అవుతూ రోడ్డు మీదుగా ప్రవహిస్తోంది. ఈ పరిస్థితి స్థానిక వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దీంతో రహదారి మీద దొర్లే వాహనదారులు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.చేతనైన ప్రాంతంగా భావించబడే రాయచోటిలో ఈ రకమైన సమస్యలు ఇప్పటికీ పట్టించుకోకుండా వదిలేసిన విధానం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు అసహ్యకరమైన వాసనతో రహదారిని దాటి ప్రవహిస్తుండటంతో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు చెబుతున్నట్లు స్థానిక పాలకులు, మున్సిపల్ అధికారులు సమస్యను ఇప్పటికీ పట్టించుకోలేదు. వానాకాలం ప్రారంభమైందని తెలిసిన తర్వాత కూడా ప్రాధాన్య సమస్యలపై గమనించకపోవడం పాలనా వైఫల్యాన్ని సూచిస్తోంది. ప్రజల డిమాండ్: వెంటనే డ్రైనేజీ లీకేజ్కు శాశ్వత పరిష్కారం కట్టాలపాడైన రోడ్లను మరమ్మత్తు చేయాలి ఆరోగ్యానికి ముప్పుగా మారే లీకేజీలపై నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు



## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కుర్చీలు వితరణ

**దాతల సహకారంతో లయన్స్ సేవలు విస్తృతం చేస్తాం అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్**

**సేవకు మారు పేరు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫర్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పెడబల్లి వాండ్లపల్లి, హసనాపురం గ్రామం, రామాపురం మండలంలో నూతనముగా ఏర్పాటు చేయబడిన శ్రీ సీతారాముల దేవస్థానమునకు అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ ఆర్థిక సహాయముతో ఆలయ కమిటీ సభ్యులకు నాలుగు కుర్చీలను అందజేయడం జరిగిందని మాజీ అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు.అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ మాట్లాడుతూ దేవస్థానమునకు నా వంతుగా నాలుగు కుర్చీలను ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లావ్యాప్తంగా ఎస్పీ గారి ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్న అన్నమయ్య జిల్లా పోలీసులు**






**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు, శక్తి టీం బృందాలు మరియు సిబ్బంది మంగళవారం పలు పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసి మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

# గ్రామీణాభివృద్ధికి శాశ్వత చర్యలు తీసుకుంటున్నాం:

మంత్రి గొట్టిపాటి

పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ -






**బాపట్ల ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కూడా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలకు ఉత్సాహంగా వచ్చేందుకు సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని, నాణ్యమైన 4,500 విలువ గల హీరో కంపెనీ సైకిళ్లను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్టు తెలిపారు. డ్రాప్అవుట్స్ లేకుండా విద్యార్థుల హాజరును పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.అద్దంకి నియోజకవర్గంలో మొత్తం 2,000 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయాలనే లక్ష్యంతో సుమారు 5 కోట్ల నిధులు అవసరమవుతాయని తెలిపారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫార్ములు అందించామని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా అన్ని పిల్లలకు తల్లుల ఖాతాలో 13,000 రూపాయల చొప్పున జమ చేస్తున్నామని వివరించారు.కొరిశపాడు మండల కేంద్రంలో 1.66 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని, సంతమాగులూరు, ప్రాసంగలపాడు గ్రామాల్లో త్వరలో పిహెచ్సీలు ప్రారంభిస్తామని తెలిపారు. పొలాలకు వెళ్లే రాకపోకలకోసం 6 డొంక రోడ్లను నిర్మించామని, అంబేద్కర్ కాలనీలో 60 లక్షలతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో విద్యుత్ సమస్యల నివారణకు శాశ్వత చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశామని, నగదు రాని రైతులు సమీప సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కలెక్టర్ జె. వెంకట మురళి, మంత్రి చొరవతో విద్యార్థులకు సైకిళ్లు అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇది డ్రాప్అవుట్ శాతం తగ్గించేందుకు దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ ద్వారా 200 రకాల సేవలను అందుబాటులోకి తెచ్చిందని, గ్రామీణ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు మోటార్ సైకిళ్లు ఈ సందర్భంగా 15 మంది ప్రతిభావంతులకు 1.50 లక్షల విలువైన మోటార్ సైకిళ్లు మంత్రి, కలెక్టర్ అందజేశారు. అనంతరం గ్రామంలో 2.30 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, కాలువలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. విజయమ్మ, తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంఈవో పున్నయ్య, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పులమిట్ట-చింతరాజుపల్లెకు అనుసంధాన రోడ్డు పునరుద్ధరించాలి

**10 కిమీ రోడ్డు పునరుద్దరిస్తే 100 కిమీ దూరం తగ్గుతుంది**
**ఒంటిమిట్ట కోదండ రామాలయం నుండి రాయచోటి వీరభద్రుని ఆలయానికి భక్తులకు దగ్గర దారిగా మారుతుంది**
**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి ఒంటిమిట్ట, నందలూరు, సిద్ధవటం మండలాలకు దగ్గర మార్గం కాగలదు**
**ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలి**
**ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో రాజకీయ పార్టీలను ప్రజలు ప్రశ్నించి నిలదీయండి- ప్రజా సౌకర్యవంతమైన సులభ మార్గాన్ని సాధించండి**
**రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి**




**అన్నమయ్య ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే వీరబల్లి మండలం గడికోట గ్రామపంచాయతీ వేల్పులమిట్ట నుండి ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లెకు అనుసంధానంగా పూరాతనమైన రోడ్డును పునరుద్ధరించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేల్పులమిట్ట-చింతరాజుపల్లెలకు అనుసంధానంగా అటవీ మార్గంలో పురాతన కాలం నుండి ఉన్న రోడ్డును 10 కిలో మీటర్ల దూరం పునరుద్ధరించితే 100 కిలో మీటర్ల దూరం ప్రయాణించే ప్రయాస తప్పుతుందని, ఒంటిమిట్ట కోదండ రామాలయం నుండి రాయచోటి వీరభద్రుని ఆలయానికి వెళ్ళే భక్తులకు దగ్గర దారిగా మారుతుందని ఆయన తెలిపారు.రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాగాను, జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రకటించిన నేపథ్యంలో ఈ మార్గానికి ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. ఒంటిమిట్ట, నందలూరు, సిద్ధవటం మండలాల నుండి కడప-రాజంపేట ప్రధాన రోడ్డుపైన ఉన్న మంఠపంపల్లె నుండి చింతరాజుపల్లె, వేల్పులమిట్ట, గడికోట ,వీరబల్లిమీదుగా రాయచోటికి మార్గం చాలా దగ్గరగాను, సులభమైనదిగాను ఉంటుందని ఆయన తెలిపారు. మంటపంపల్లె నుండి రాయచోటికి 50 కిలోమీటర్ల దగ్గర దూరం కాగలదని తెలిపారు. ఈ నెల 12 న జరిగే ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఓట్లు అడిగాను వచ్చే రాజకీయ పార్టీలను, రాజకీయ నాయకులను ఓటర్లు,ప్రజలు ప్రశ్నించి నిలదీయాలని, ప్రజా సౌకర్యవంతమైన సులభ మార్గాన్ని సాధించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పురాతన మార్గాన్ని పునరుద్ధరించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే జిల్లా కేంద్రమైన రాయచోటి అసెంబ్లీ నుంచి రాష్ట్ర మంత్రి మండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రవాణా యువజన క్రిడలు శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేక చోరవ తీసుకోని ప్రభుత్వ అనుమతులు నిధులు మంజూరుకు కృషి చేయాలని ఆయన కోరారు.రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిగారు, రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డిగారు, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి గారు, ఎమ్మెల్సీలు జకియాఖానమ్ గారు సి.రామచంద్రయ్యగార్లు ప్రత్యేక చోరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ గారి దృష్టికి, రాష్ట్ర ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాలని, అనుమతులు, నిధుల మంజూరుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# స్మార్ట్ మీటర్లు వద్దు, వేసిన మీటర్లు వెంటనే తొలగించాలి.

**పోదూరు లో స్మార్ట్ మీటర్ల రద్దు కోసం ప్రజా వేదిక ఆధ్వర్యంలో సిపిఎం ధర్నా.**
**తక్షణం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను విరమించుకోవాలి.**
**పోదూరు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేసిన సిపిఎం బృందం.**




**పోదూరు, ఆగష్టు 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్మార్ట్ మీటర్లు మాకొద్దు,వేసిన స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించాలని సిపిఎం పోదూరు మండలకన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం పోదూరు విద్యుత్ కార్యాలయం నందు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల రద్దు మరియు పెరిగిన విద్యుత్ ఛార్జీల తగ్గింపు డిమాండ్‌తో మంగళవారం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సిబ్బంది కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాలమహానాడు పోదూరు మండల కార్యదర్శి బుడితి భీమా రావు, సిపిఎం పోదూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల నిరుపేదలు పై అధిక భారం పడుతుందన్నారు. వేసిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. స్మార్ట్ మీటర్లు ప్రజలకు ఆర్థికంగా భారమవుతా యని, అవి అనేక ప్రమాదాలను కలిగిస్తాయని ప్రజా వేదిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనకు అంగీకరించవద్దని, ఇంటికి వచ్చే అధికారులను వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా వేదిక స్మార్ట్ మీటర్ల వల్ల సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా, స్మార్ట్ మీటర్లు గోప్యత మరియు భద్రతా సమస్యలను కలిగిస్తాయని, ఇవి ప్రజల ఆరోగ్యానికి కూడా హానికరం కావచ్చని తెలిపారు.ప్రజా వేదిక ఈ అంశంపై ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి, స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనను రద్దు చేయాలని, పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు . ఈ ఉద్యమంలో ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని, తమ హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం సభ్యులు పిల్లి ప్రసాద్, బురాబత్తుల వెంకట్రావు, బొంతు శ్రీను, బొంతు శంకరం, మాలమహానాడు నాయకులు తరపట్ల మోహనరావు టి రవికుమార్, ఎం కృష్ణమూర్తి,కె స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త జర్నలిస్ట్ కోరికల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్



**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** ఆధ్వర్యంలో రాయచోటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారి కి వినతిపత్రం సమర్పించారు పలు డిమాండ్ లపై నిరసన తెలియజేసారు. వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే ఆక్రిడేషన్ మంజూరు చేయడం జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ జాప్యం తగదు 2019లో 23 వేల మంది జర్నలిస్టులు అక్రిడేషన్లు మంజూరులో అడ్డగోలు నిబంధనలను తొలగించి అర్హులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి అక్రిడేషన్ల గడువు పదేపదే పొడిగిస్తూ ఉండటం వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్ ,జర్నలిస్టు సంఘాలకు త్రైపాక్షిక పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. జర్నలిస్టుల విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలి జర్నలిస్టులకు 2016లో ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలి.ం

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి:

ఏపీయూడబ్ల్యూజే

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

ఏవో శ్రీధర్ కు వినతి పత్రం అందజేత



**రాజంపేట ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తక్షణమే అక్రిడేషన్లు రెన్యువల్ చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా పాత్రికేయుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మలిశెట్టి సుబ్బ నరసయ్య, ఎస్ కళాంజలి, సీనియర్ జర్నలిస్టు త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు,తేజం రవిచంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహకులు ఉదయగిరి కళ్యాణ్, మాండ్ల శ్రీహరి, చామంచి వెంకటసుబ్బయ్య, చౌడవరం నరసింహులు, నాగేంద్ర ప్రసాద్, కొమ్మినేని మధుసూదన్, శివ, అనిల్, నరసింహులు,త దితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలి




**ప్రజా జ్యోతి పత్తికొండ:** పత్తికొండ పట్టణంలోని స్థానిక ఐదవ సచివాలయం సమీపంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ సుజాత కు సిఐటియు ఆశ వర్కర్ యూనియన్అధ్యక్ష కార్యదర్శులు పావని, స్వాతి, ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు నాయకులు ఎం రవిచంద్ర, మెడికల్ ఆఫీసర్ సుజాత కు గ్రీవెన్స్ లెటర్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని కనీస వేతనం ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని అన్నారు. ఆశా వర్కర్లతో నిర్దేశించిన సమయం కన్నా ఎక్కువ పని గంటలు చేస్తున్నారని ఆశ వర్కర్లకు సంబంధం లేనటువంటి పనులు చెబుతూ వారికి ఉండాల్సినటువంటి సౌకర్యాలు కల్పించకుండగా వెట్టి చాకిరి చేయిస్తున్నారని అన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు మేటర్నిటీ లీవ్తోపాటు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ ఈశ్వరమ్మ లక్ష్మీ రాధా తదితరులు పాల్గొన్నారు.

## రాతన నడిబొడ్డున ఉన్న రహదారి సమస్యను పరిష్కరించండి

డి గౌస్ దేశాయి

సిపిఎం జిల్లా కార్యదర్శి



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం రాతన గ్రామం నడిబొడ్డులో ఉన్న రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా నాయకులు వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాయకులు సురేంద్ర, రమేష్, మధు తో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం రాతన గ్రామ నడిబొడ్డున గుంతగా మారిన రోడ్డును స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించి, అక్కడే నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం మధ్యలో ఉన్న ప్రధానమైన రహదారి అడుగు లోతు గుంతపడ్డ అధికారులు ఎలాంటి చలనం లేకుండా ఉన్నారన్నారు. పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే భారీ వాహనాలు ఈ రోడ్డు వెంట వెళ్తూ ఎప్పుడు కింద పడతాయో అనే భయంతో ప్రజలు ఉంటున్నారన్నారు. వర్షం వస్తే గుంత నుండి ద్విచక్ర వాహనాలు, పాదాచారులు నిత్యం ప్రమాదానికి గురికావాల్సి వస్తుందన్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు వచ్చాయి అని చెప్తున్న అధికారులు ప్రధాన రహదారిలో గుంతలు పూరచడంలో ఎందుకు విఫలమవుతున్నారని వారు విమర్శించారు. జిల్లా కలెక్టర్ జోక్ ఇన్ చేసుకుని ఆర్ అండ్ బి మరియు రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలింప చేయించి రహదారిలో ఉన్న గుంతలను పూడిపించాలని వారు డిమాండ్ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- కొత్త అక్రిడేషన్లను వెంటనే మంజూరు చేయాలి
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలి
- జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి హామీని నిలబెట్టుకోవాలి
- పలు సమస్యలపై తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన పొందూరు ,జి సిగడాం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.వి రమేష్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పొందూరు ,జి సిగడాం మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.వి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో అడ్డగోలు నిబంధనలతో ,అసంబద్ధ నియమాలతో ఉన్న 23000 అక్రిడేషన్ల సంఖ్యను 9000 కుదించిందన్నారు. పాత అక్రిడేషన్లు గడువును పదే పదే పెంచుతూ కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. దీంతో అర్హులైన జర్నలిస్టు లకు అక్రిడేషన్లు అక్రిడేషన్లు ఆగిపోవడమే కాకుండా హెల్త్ కార్డ్ పొందే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్రిడేషన్లు జారీ చేస్తామని ఇచ్చిన హామీని ఏడాది కాలం గడిచిన అమలు చేయలేదన్నారు. పాత అక్రిడేషన్లు గడువు ఈ నెల ఆగస్టు 31 వ తేదీ తో గడుస్తుందని ,మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన వారికి కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు హెల్త్ కార్డు పథకంలో ఉన్న లోటుపాట్లను సవరించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విశ్రాంత పాత్రికేయుల ఫించన్ విధానాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కూడా అమలు చేయాలని పేర్కొన్నారు. 2016 లో చంద్రబాబు హయంలో ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేసిందని దానిని మరలా



పునః ప్రారంభించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. వీటితో పాటు కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలు హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కొంచాడ మహేష్ , రాయిపిల్లి రాంబాబు , బెవర ఆంజనేయులు , పాయక మధుసూధన రావు, పి.వి రమణ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ధ్యేయం

- కూటమి హయాంలో సర్వాంగ సుందరంగా మారుతున్న గ్రామాల రూపురేఖలు
- స్పౌజ్ పెన్షన్లతో మహిళలకు ఆర్థిక భరోసా
- పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం లో ముమ్మరంగా చేపడుతున్న నిర్మాణాలలో భాగంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం కోటిపల్లి పంచాయతీ పరిధిలో సుమారు 10 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్పౌజ్ పెన్షన్లను కోటిపల్లి , మజ్జిల పేట గ్రామంలో ఏడుగురికి ఇంటింటికీ వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. గుంతలు గుంతలు తో ఉన్న రోడ్లలోనే ప్రయాణిస్తూ ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఒక్క గ్రామంలో శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క గ్రామంలో శరవేగంగా రోడ్డు నిర్మాణపనులు జరిగాయన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో సరైన రోడ్డు నిర్మాణం లేకపోవడం తో కోటిపల్లి గ్రామస్తులు గతంలో వైసీపీ నేతలకు తమ గ్రామంలో సీసీ రోడ్డు వేయాలని మొరపెట్టుకున్నారన్నారు. అయినప్పటికీ వైసిపి నేతలు పట్టించుకోలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్ళారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే గ్రామంలో మొత్తం 22 సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. అందులో భాగంగా క్రమబద్ధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామాల పైనే కాకుండా ప్రజా సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగా భర్త చనిపోయిన తర్వాత పింఛన్లు కోసం ఎదురుచూస్తున్న మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా స్పౌజ్ కోటాలో లక్షకు పైగా ఫించన్లు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ స్పౌజ్ పెన్షన్లు మహిళలకు ఆర్థిక భరోసా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కూన సత్యన్నారాయణ ను టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షురాలు గురుగుబెల్లి భవాని , , మాజీ సర్పంచ్,సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షురాలు గురుగుబెల్లి భవాని మాజీ సర్పంచ్,సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి ,మాజీ ఎంపీటీసీ ప్రతినిధి సువ్వారి రమణ జాక భోగిరాజు పైడి లక్షుం నాయుడు , పైడి రమణ మూర్తి ,టి మల్లేశ్వర రావు సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ...

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు
ఒక్క సంవత్సరంలోనే సూపర్ సిక్స్ లో ఉన్న హామీలన్నీ కూడా అమలుపరిచిన ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
గాజుల ఖాదర్ భాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**రాయచోటి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా నెరవేర్చిన ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు మంగళవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటి నుంచి కొత్తగా 1, 09,155 వితంతువుల పెన్షన్ లు పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం మరియు ఆగస్టు రెండవ తేదీన 46 , 85,838 మంది రైతు కుటుంబాలకు 7000 రూపాయలు చొప్పున అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని తెలిపారు మరియు ఆగస్టు 7న .. 65 వేల మంది చేనేత కార్మికులకు 200.. 500 యూనిట్లు ఉచిత కరెంటు పథకం అమలు చేయబోతున్నారని తెలిపారు మహిళలు సంతోషంగా బస్సుల్లో ఉచితంగా వారి గమ్యం చేరుకునేందుకు వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రాష్ట్రం మొత్తం ఎక్కడైనా ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మొదలవుతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన హామీలన్నీ అమలు.చేస్తుంటే వైసిపి నాయకులు వారి యొక్క స్వార్థం కోసం వారి యొక్క స్వలాభం కోసం వైసిపి పార్టీ కాలగర్భంలో ఎక్కడ కలిసిపోతుందని భయంతో వైసీపీ చిరునామా లేకుండా పోతుందనే భయంతో తెలుగుదేశం ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఒకపక్క చంద్రబాబునాయుడు గారు18 గంటలు ప్రజల కోసం కష్టపడుతూ ఉండడం రాష్ట్రం మొత్తం మీద చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు ఆశీస్సులు అందిస్తుంటే వైసిపి నాయకులకు వారికి ఏమి మాట్లాడాలో దిక్కుతోచక సూపర్ సిక్స్ పథకాల అమలు కాలేదని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయని తెలిపారు వారి అసత్యపు మాటలు సోషల్ మీడియాలో వారు చేస్తున్న తప్పుడు ప్రకటనలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు చెప్పినవని చంద్రబాబు నాయుడు అమలు చేస్తుంటే ఏ వీధిలో వెళ్లినా



కూడా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనకు బ్రహ్మరథం పడుతున్నారని ఇది ఒక మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ప్రజలు హాయిగా సంతోషంగా ఉన్నారని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే అన్నారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు అప్పుడు ప్రకటనలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని హితవు పలికారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస నాయుడు అమీర్ రోఫా హైదర్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి....





సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి

ఫోటో రైట్ అప్ 1 ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి

**ప్రజా జ్యోతి పత్తికొండ:** విద్యుత్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, డిమాండ్ చేశారు. సిపిఎం, సిపిఐ, పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం వేసిన విధంగా ప్రజలపై విద్యుత్ భారాలు వేయబోమని, విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి, సామాన్య ప్రజలపై పెను భారం పడేవిధంగా విద్యుత్ చార్జీల విపరీతంగా పెంచేశారని విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని, ప్రజలపై మోపిన ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను తగ్గించేంతవరకు అన్ని వర్గాల ప్రజలు వామపక్ష పార్టీలు చేసే ఉద్యమంలో కలిసి రావాలన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారి దీప్తికి వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గంగన్న, వ్యవసాయ సంఘం నాయకులు నరసన్న, బుజ్జులు, రైతు సంఘం నాయకులు సిద్దయ్య గౌడ్, ప్రజానాట్యమండలి నాయకులు ఖాసిం, రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మంజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన టిడిపి నేత కుప్పాల వెంకటసుబ్బయ్య



**సిద్ధవటం ఆగస్టు 5 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మాత్యులు, యువ నాయకులు నారా లోకేష్ఆదేశాల మేరకు సిద్దవటం మండలం పేరయ్యగారి పల్లెలో చాపాటి నాగమ్మకు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఇటీవల చాపాటి వెంకట సుబ్బారెడ్డి అనారోగ్యంతో హాస్పిటల్లో చేరారు కానీ దురదృష్టవశాత్తు ఆయన మరణించడం జరిగింది. ఆయన వైద్యం కోసం అయిన ఖర్చులు, బిల్లులు సీ.యం సహాయ నిధికి పంపించగా మంగళవారం 61572 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేకనాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె సుబ్బరాయుడు, దూది రమణయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రాపాక లో వితంతువులకు ఫించన్లు పంపిణీ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** భర్త చనిపోయిన తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వితంతు మహిళలకు స్పౌజ్ కోటాలో ఫించన్లు మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు అన్నారు.ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం రాపాక గ్రామంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయిన మహిళల ఎదురుచూపులు కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ఫలించాయన్నారు. కొంతకాలంగా వితంతు ఫించన్లు అందక వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. గత ప్రభుత్వం నూతన ఫించన్లు మంజూరు చేస్తామని కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసిందన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మహిళలకు చేయూతనిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన కొంచాడ చిన్నం నాయుడు కిషోర్ కుమార్ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి



**తాళ్లపూడి,ఆగస్టు 5, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో ఉన్న ఆశా వర్కర్స్ కు ఆశ నోడల్ అధికారిణి వి. ఆషా బేగం ఆధ్వర్యంలో తాళ్లపూడి ప్రాథమిక ఆసుపత్రి వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆశ బేగం మాట్లాడు తూ గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం, మందులు పై అవగాహన కల్పిస్తూ సలహాలు ఇవ్వాలని సూచించారు. సీజనల్ అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నా రు. ఈ నెల 12 వ తేదీన జరగ బోయే నులి పురుగుల దినో త్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ప్రాథమిక కేంద్ర డాక్టర్ హారిక గుప్తా కమ్యూనిటీ హెల్త్ అధికారి ఎం. వెంకటేశ్వరావు సూపర్వైజర్ కె. యల్. రాయ్ మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

## కిర్లంపూడి మండల టిడిపి కార్మిక విభాగం అధ్యక్షుడిగా కానూరి గంగాధర్ (కాసులు)



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడిగా ఎస్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కానూరి గంగాధర్ (కాసులు) ను జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు.ఈ సందర్భంగా కాసులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కిర్లంపూడి మండలం కార్మిక విభాగం అధ్యక్షులగా నిర్మించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి,మండల అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండలంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి ఎమ్మెల్యే నెహ్రూ,నవీన్ సహకారంతో కృషి చేస్తానని అన్నారు.కాసులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పత్తికొండ లో 20,000 మంది తో వాల్మీకి జయంతి వార్షికోత్సవ సభలు సందర్భంగా అక్టోబర్ 5 వ తేదిన న జయప్రదం చేయండి

. రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ అంజన్న



**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ స్థానిక బీవీఎస్ డివిజన్ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ రాముడు అధ్యక్షత వహించగా వాల్మీకి ముఖ్య నాయకులతో రాష్ట్ర అధ్యక్షుడు అంజన్న మాట్లాడుతూ వాల్మీకి జయంతి వార్షికోత్సవ సభలు అక్టోబరు నెలలో పత్తికొండ లో పెద్ద ఎత్తున 20,000వేల మందితో అక్టోబర్ 5 తేదిన ఉదయం 11 గంటలకు కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ఊరేగింపు సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మహిళలు, పెద్దలు,యువకులు, విద్యార్థులు,ఉదోగ్యలు పెద్దఎత్తున పాల్గొనాలి అన్ని వారు పిలుపు ఇచ్చారు. ఈ సమవేశం లో ముఖ్య నాయకులు పత్తికొండ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు మహేంద్ర నాయుడు, చెన్నకేశవ నాయుడు,పత్తికొండ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, ఈరన్న , దేవనకొండ మండల అధ్యక్షుడు పెద్దయ్య నాయుడు,మద్దికేర మండల అధ్యక్షుడు మురళి నాయుడు, జై చంద్ర, క్రిష్ణగిరి మండల అధ్యక్ష కార్యదర్శులు ధనుంజయ నాయుడు, మధు నాయుడు ఆస్పరి మండల అధ్యక్ష కార్యదర్శులు హరికృష్ణ, కుపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై. టి. రామకృష్ణ

**తాళ్లపూడి, ఆగస్టు 5, ప్రజాజ్యోతి న్యూస్** ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వాడకం ఎక్కువ కారణంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా యని ప్రతి ఒక్కరు అప్రమ త్తంగా ఉండాలని తాళ్లపూడి ఎస్సై. టి. రామకృష్ణ హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ఎస్సై. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు నిర్మూలన కై అవగాహన పెంచుకొని మరి కొందరికి అవగాహన కల్పించా లన్నారు. చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోస పోవడం ఆందో ళన కలిగిస్తుంది అన్నారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉప యోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందని, సోషల్ మీడియా ఫేక్ ఫోటో లను చూసి ఆకర్షణకు లోనైమోసపో కూడదన్నారు. కొరియర్ కంపెనీలు, పోస్టల్ శాఖల ముసుగులో మోసాలు వెలుగులోకి వస్తున్నాయ న్నారు. రోజుకో కొత్త ఎత్తుగడ లతో ఊహించని విధంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ మోసగాళ్లు అత్యవసరం లేదా ఒత్తిడికి గురిచేసేలా మాట్లాడ తారు కాబట్టీ అవసరమైన లింకులపై క్లిక్ చేసి బ్యాంకు ఖాతాలు, కార్డుల వివరాలు నమోదు చేసి మోసపోవద్ద న్నారు అపరిచితులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే ఇవ్వ కూడదని ఇలాంటి సందేశాలు వస్తే ఆ కంపెనీ అధికారిక కస్టమర్ కేర్ బృందానికి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవాలని చూచించారు. మండల పరిధి లో స్టేషన్ సిబ్బందితో ఎప్పటి కప్పుడు పర్యవే క్షించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్లకు చిక్కి మోసపోతే 1930 కి కాల్ చేసి లేదా తమ దృష్టికి వెంటనే తెలియ పరచాలని ఎస్సై తెలిపారు



# సీఎం సహాయనిధి నుంచి లబ్ధిదారులకు పదముడు లక్షల యాభైరెండువేల చెక్కుల పంపిణీ

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**బాపట్ల ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ పిట్టలవానిపాలెం మండలానికి చెందిన అర్హులైన 22 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 13,52,443 విలువైన చెక్కులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం బాపట్ల పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలపై చిత్తశుద్ధితో స్పందించే కూటమి ప్రభుత్వం అవసరమైన వారికి వైద్య సాయాన్ని వేగంగా అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని, మరిన్ని ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఈ సహాయం అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులలో మేరెళ్ళ హెప్సిబా (2,25,000), అబ్దుల్ (1,27,581), పెనుమత్స నాగసాయి వర్మ (1,20,000), అంగలకుదురు అశోక్ (1,02,700) చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కలసపాడు ప్రజా జ్యోతి (ఆగస్టు 5)** మండల వ్యవసాయ అధికారి కె. చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలసపాడు మండలం లోని శింగరాయపల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం కడప జిల్లా వనరుల కేంద్రం నుంచి వ్యవసాయ అధికారి పద్మజ మరియు శాస్త్రవేత సునీల్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ పంట నమోదు కార్యక్రమం మొదలైందని ఇప్పటికీ 350 ఎకరాలు నమోదు చేయడం జరిగిందన్నారు ...ఈ సందర్భంగా వారు కలసపాడు మండల రైతులను ఉద్దేశించి పంట నమోదు చేయించుకొని రైతుకు అన్నదాత సుఖీభవ , ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్ట పరిహారం, పంట ఇన్సూరెన్స్ మరియు మద్దతు ధర లభించదని వారు తెలియజేశారు. .అలాగే వివిధ పథకాల గురించి వివరించారు మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవా కేంద్రం లలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది . శాస్త్రవేత్త సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వివిధ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగినది , జిల్లా వనరు కేంద్ర వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడు మట్టినమునాలు పరీక్షలు తీసుకోవలసిన పద్ధతులు వివరించడం జరిగినది .ఈ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ సిబంది డి యం యం టి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నవధాన్యాలు పంట సాగు చేయడం వలన భూమి కోల్పోయిన భూసారం తిరిగి పొందుతుందని అలాగేప్రకృతి వ్యవసాయం లో కాషాయాలు ద్రావణాలు తయారు చేసుకొని వ్యవసాయం చేయడం వలన పెట్టుబడి తగ్గి లాభాలు రైతులు పొందవచనారు ఈ కార్యక్రమం లో రైతు సేవ కేంద్ర సిబ్బంది శ్రీనివాసులు , ఐ సి ఆర్ పి సునీత,సుబ్రమణ్యం, టి. సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

తాసిల్దార్ కి వినతి పత్రం.

**ప్రజా జ్యోతి తుగ్గలి** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే, ఏ పీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ఏపీయూడబ్ల్యూజే,ఏ పీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డేలో భాగంగా తాసిల్దార్ రవికి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, నియోజకవర్గ కార్యదర్శి చిన్నారెడ్డి,, ఏపీడబ్ల్యూజే నాయకులు మురళి, నాగేంద్ర, శేఖర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాతఅక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులు మంజూరు చేయాలన్నారు.రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని,వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు.ప్రమాధభీమా పథకం తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని,విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని,యాంటీ అటాక్ కమిటీలు పునరుద్దరించాలని, రైల్వేపాస్‌లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో భరత నాయక్ కు డిమాండ్లతో కూడిన వినిత పత్రం అందజేశారు.



## చీరాల మోడ్రన్ హై స్కూల్‌లో విద్యార్థులకు శక్తి బృందం అవగాహన



**బాపట్ల ఆగస్టు 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల 2 టౌన్ పోలీసులు, శక్తి బృందం మంగళవారం మోడ్రన్ హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇన్స్పెక్టర్ నాగభూషణం డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ఇవ్ టీజింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు. శక్తి ఎస్ఐ హరిబాబు శక్తి యాప్, %ూూ% బటన్, శక్తి వాట్సాప్ నెంబర్ (7993485111) గురించి వివరించారు. అత్యవసర సమయంలో 100 లేదా 112 నెంబర్లకు సమాచారం అందించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా శక్తి బృందం సెల్ఫ్ డిఫెన్స్ ప్రదర్శనలు ఇచ్చింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, శక్తి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## అంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిరిజన ప్రాంత ప్రిన్సిపాలలతోఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్.జె డి. మజ్జి ఆదినారాయణ సమావేశం.



**అనంతగిరి మండలం ఆగస్టు 5. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అరకు.అంతగిరి. డుంబ్రిగూడ. హుకుంపేట. జి. మాడుగుల చింతపల్లి. సీలేరు. ముంచింగ్ పుట్. అప్పర్ సీలేరు మండలాల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో ఇంటర్మీడియట్ బోర్డ్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మజ్జి ఆదినారాయణ మంగళవారం నాడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అర్జేడి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం. రెండవ సంవత్సరం విద్యార్థిని. విద్యార్థులు ఏ గ్రూపులో చేరాలని కోరితే.ఆ గ్రూపులో జాయిన్ చేసుకోవాలని నిబంధనలు పెట్టి విద్యార్థిని.విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు పంపరాదని ఎంతమంది జాయిన్ అవుతే అంతమందిని కళాశాలలోచేర్చుకోవాలని ఆర్జెడి ప్రిన్సిపాల్లకుసూచించారు. గిరిజన ప్రాంత విద్యార్థిని.విద్యార్థులు చదువుకుదూరం కాకూడదనేఉద్దేశంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యపై అనేక సంస్కరణలు తెచ్చి నిబంధనలు విధించలేదని అందుకు అణువుగా ప్రతి కాలేజీ ప్రిన్సిపాల్ శాఖాపరమైన చర్యలు తీసుకుని విద్యాబోధన సక్రమముగాజరిగేలా బాధ్యతలు తీసుకోవాలని సమావేశంలో కోరారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంటర్ బోర్డు డీ.ఈవో భీమశంకర్. అనంతగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమీల కాలేజీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్లతో పశుపోషకులకు ప్రయోజనకరం

పశుగ్రాస పెంపకం ,గోకులాల నిర్మాణాల పై సమన్వయ సమావేశం

పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథ్




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గోకులం షెడ్లతో పశుపోషకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పొందూరు మండల ప్రత్యేక అధికారి,పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథ్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గోకులాల నిర్మాణం , పశుగ్రాస పెంపకం పై సిబ్బంది తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులాల నిర్మాణాలను పశుగ్రాస పెంపకం పనులను త్వరగా చేయించి ప్రగతిని పెంచాలని ఆదేశించారు. గ్రామాల్లో రెండు విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. గోకులం షెడ్లు పశుగ్రాస పెంపకం కు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి తెలియజేస్తూ అర్హులను గుర్తించాలన్నారు.దీనిపై పూర్తి సమాచారాన్ని సేకరించి ఏం.డి. ఓ కు సమాచారం అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుబర్తి, కింతలి వెటర్నరీ సర్జన్లు ,ఎంపిడిఓ మన్మథ రావు ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**పోడూరు /ఆచంట, ఆగస్టు 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించడం ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వైద్యాధికారి ఎస్ వినోద్ అన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆచంట వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం తల్లిపాలు వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, గర్భవతులకు బాలింతలకు తల్లులకు తల్లిపాల ఆవశ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాకుండా తల్లికి కూడా శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ పెరుగుదల తో పాటు వ్యాధి నిరోధకశక్తి అందుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు సంజీవినిలా పనిచేస్తాయన్నారు. తల్లిపాలలో విలువైన పోషకాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం శ్యామలాంబ, డి సూర్య కుమారి, టీ పోచమ్మ, పి హెచ్ ఎన్ సరోజినీ మరియు ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- హెల్త్ కార్డు పథకంలో లోటుపాట్లను సవరించాలి
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- తహసీల్దార్ కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన ఆమదాలవలస ప్రెస్ క్లబ్



ఫోటో,,, తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న ఆముదాలవలస ప్రెస్ క్లబ్

**ఆముదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్ :**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆముదాలవల శాఖ కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు. ముందుగా సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలతో బద్ద నియమాలతో అక్రిడేషన్ల సంఖ్యను సగానికి సగం కుదించిందని తెలిపారు. పాత అక్రిడేషన్లు గడువును పదే పదే పొడిగిస్తూ కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా వేధించింది. దీంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ ఆగిపోవడమే కాకుండా హెల్త్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ కార్డు పథకంలో ని లోటుపాట్లను సవరించి మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నియామకాలను సవరించి పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడేషన్లు బడుగు ఆగస్టు 31వ తేదీ నుండి పూర్తి కానున్నది. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డు అందించాలని కోరారు. విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని, రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలో జర్నలిస్టు యూనియన్లకు ప్రాధాన్యత కల్పించాలి. పాత అక్రిడేషన్ కార్డులు గడువు పొడిగించ కుండా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు వెంటనే అందించాలి. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదించాలి. వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి అని కోరుతూ ఎమ్మార్వో రాంబాబుకు గురుగుబెల్లి ప్రసాదరావు, తమ్మినేని వాసుదేవరావు, జి చిరంజీవి, తాంద్ర అప్పలనాయుడు, కె.వి రమణ, ఎస్పీ రాహుల్, చంటి, కే దిల్లేశ్వరరావు, అన్నెపు రమేవినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# కిర్లంపూడి టిడిపి మండల అధ్యక్షులు కాశీ బాబు కి ఘన సన్మానం







**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి టిడిపి మండల అధ్యక్షుడిగా వీరంరెడ్డి కాశీ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి మండల అనుబంధ సంస్థల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో భూపాలపట్నం గ్రామంలో తన స్వగృహంలో మంగళవారం అనుబంధ సంస్థల కమిటీ ఏర్పాటు చేశారు ఈ కమిటీలో ప్రతి గ్రామం నుండి ఆయా టిడిపి నాయకులు ఆ అనుబంధ సంస్థలు ఉండేటువంటి సభ్యులను ఎంపిక చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేయాలని చెప్పడంతో ఈ కార్యక్రమం చేపట్టారు అనంతరం తుది జాబితా ఎమ్మెల్యే నెహ్రూ అంత చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు జగ్గంపేట నియోజకవర్గం అబ్జర్ కమిటీ జనపరెడ్డి బాబు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది ఏలూరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బసవ వీరబాబు అధ్యక్షతన కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి వీరవరం సొసైటీ చైర్మన్ తోటగాంధీ కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కొర్ల చిన్నబాబు విచ్చేశారు టిడిపి మండల ఉపాధ్యక్షులుగా ఆళ్ల శ్రీమన్నారాయణ ప్రధాన కార్యదర్శిగా గోడే దొరబాబు. మండల కార్య నిర్వాహక కార్యదర్శులుగా జంపన రవి వర్మ. పెనగంట బాబ్జి. కాకిలేటి వెంకటరాజు. మండల కార్యదర్శి మోరా సత్తిబాబు. సేనాపతి రంగబాబు. నీలం వీరబాబు. మండల కోశాధికారిగా పెరాట్ల కృష్ణమూర్తిని ఎంపిక చేయడంతో వారిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది కాశీ బాబుని కేకు కట్ చేసి నోరు తీర్చేశారు ఈ కార్యక్రమంలో డిసి వైట్ చైర్మన్ నీలం శ్రీను అనుకూల శ్రీకాంత్ ఫస్ట్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ. గుడాల రాంబాబు. గండే కాశీ విశ్వనాథ్ మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ కంద సత్యానందం గండే రాయుడు వీరవరం సొసైటీ డైరెక్టర్ నామ సాని తాసు. కాసులు. కాసా సంతోష్. బోరయ్య టిడిపి కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పెనుగొండలో స్మార్ట్ మీటర్ల రద్దు కోసం ప్రజా వేదిక ఆధ్వర్యంలో ధర్నా.





**పోడూరు,ఆగస్టు5,ప్రజాజ్యోతి, న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల రద్దు మరియు పెరిగిన విద్యుత్ ఛార్జీల తగ్గింపు డిమాండ్‌తో మంగళవారం పెనుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, పెనుగొండ జి. అనిత కుమారికి వినతిపత్రం సమర్పించారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉద్యమం పెనుగొండలో కూడా జోరుగా కొనసాగింది. స్మార్ట్ మీటర్లు ప్రజలకు ఆర్థికంగా భారమవుతాయని, అవి అనేక ప్రమాదాలను కలిగిస్తాయని ప్రజా వేదిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనకు అంగీకరించవద్దని, ఇంటికి వచ్చే అధికారులను వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా వేదిక స్మార్ట్ మీటర్ల వల్ల సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. అంతేకాకుండా, స్మార్ట్ మీటర్లు గోప్యత మరియు భద్రతా సమస్యలను కలిగిస్తాయని, ఇవి ప్రజల ఆరోగ్యానికి కూడా హానికరం కావచ్చని తెలిపారు. ప్రజా వేదిక ఈ అంశంపై ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి, స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనను రద్దు చేయాలని, పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. ఈ ఉద్యమంలో ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని, తమ హక్కుల కోసం పోరాడాలని కోరుతోంది. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి ఎస్కె పాదుషా, నీలాపు ఆదినారాయణ, గుడిమెట్ల వరహాల రెడ్డి, శీలం యేసు, మాదాసు నాగేశ్వరరావు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# నయారా పెట్రోల్ బంక్ లో నయా దందా...

**యజమాని జేబులు నింపడానికి వినియోగదారులకు కుచ్చుటోపి.....**

**నీకు ఇష్టం వచ్చింది చేసుకో, ఇష్టం వచ్చింది రాసుకో... పెట్రోల్ బంక్ యాజమాని**





**ఆగస్టు 5 ప్రజా జ్యోతి న్యూస్** ధన దాహంతో వినియోగదారులను నిలువునా ముంచుతూ జేబులు నింపుకుంటున్నాడు ఓ పెట్రోల్ బంకు యజమాని. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ ఏం చేసుకుంటావో చేసుకో ఏం రాసుకుంటావో రాసుకో అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే అనంతపురం నగర శివారులోని వడియం పేట గ్రామానికి సమీపంలో గల కేశవరెడ్డి స్కూల్ కి ఆనుకొని ఉన్న నయారా పెట్రోల్ బంక్ లో ఒక వినియోగదారుడు తన వాహనానికి డీజిల్ కొట్టించడానికి వెళ్లి 600 రూపాయల డీజిల్ కొట్టాలని 600 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించగా, పంపు బాయ్ 600కి డీజిల్ మిషన్ లో ఫిక్స్ చేసి సదర్ వాహనంలోకి డీజిల్ వేస్తూ ఉండగా 571 దగ్గర ఆగిపోవడం జరిగింది అది గమనించిన వాహనదారుడు పంపు బాయ్ ని ప్రశ్నించగా అతను అంతే అన్నా అంటూ సర్ది చెప్పబోగా వినియోగదారుడు పంపు బాయ్ అని గట్టిగా మందలించి, వాహనదారుడు 571 తర్వాత కంటిన్యూ చేసి డీజిల్ కొట్టమని చెప్పగా, మిషన్ రన్ అవుతున్న కూడా అందులోంచి డీజిల్ రాకపోవడం గమనించిన వినియోగదారుడు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేయగా ఆ పంపు బాయ్ సంబంధిత మేనేజర్ నెంబరు ఇవ్వమని కోరి వారికి కాల్ చేయగా మిషన్ ప్రాబ్లం ఉంటే ఎవరేం చేస్తారంటూ చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడంటూ వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఒకవేళ నిజంగానే డీజిల్ మిషన్ ప్రాబ్లం ఉంటే డీజిల్ వేయకుండా సంబంధిత సూచికలను అమర్చి అందులో ఉండే సాంకేతిక లోపాన్ని క్లియర్ చేసి తర్వాత వినియోగదారులకు డీజిల్ అమ్మకాలు చేయాలని సదరు వినియోగదారుడు యాజమాన్యంతో చెప్పగా వారు నీ డబ్బు నీకు వెనక్కి ఇచ్చేస్తాం వెళ్లిపోవాలి అంటూ వినియోగదారుడిపై మండిపడినట్టు వారు తెలియజేస్తున్నారు. తమ లాభాపేక్ష కోసం కంపెనీల నుంచి వచ్చే లాభాలు చాలక వినియోగదారులను నిలువునా ముంచుతూ తమ కడుపు నింపుకుంటున్నారని, ఒక వాహనం మీద కేవలం 600 రూపాయల డీజిల్ కే దాదాపుగా 30 రూపాయలు మోసం చేసి సంపాదిస్తే ఒక రోజులో ఎన్ని వందల వాహనాల నుంచి ఎంత మొత్తంలో దోచుకోవడం జరుగుతుందో ఈ లెక్కన నెలకి వారి దోపిడీ ఎన్ని లక్షలలో ఉందో వినియోగదారులకు ఎంత అన్యాయం జరుగుతుందో అని స్థానికులు కూడా సంబంధిత పెట్రోల్ బంక్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పెట్రోల్ బంక్ నిర్వహణలో ఉండవలసిన కనీస వసతులు కూడా ఈ పెట్రోల్ బంకులో లేకపోవడం గమనించవలసిన విషయం. ఇలాంటివి చూస్తుంటే ఎవరేమైపోతేనేం వారికి లాభాపేక్షన మాత్రమే ముఖ్యం అనే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తూ వినియోగదారులను నిలువెత్తున ముంచుతూ తమ దోపిడీని కొనసాగించడానికి వెనుకాడదన్నట్టు కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై సదరు పెట్రోల్ బంకు యాజమాన్యానికి కాల్ చేసి పెట్రోల్ బంకులో జరిగిన సమస్యను ఓ పత్రిక విలేఖరి వివరించగా సదరు యజమాని అవును జరిగింది అయితే ఇప్పుడు ఏం చేస్తారు, నా పేరు వెన్నపూస రవీంద్రారెడ్డి, మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి, ఇష్టం వచ్చింది రాసుకోండి అంటూ ధీమాగా మాట్లాడిన విషయం చూస్తుంటే అతనికి ఉన్న పలుకుబడితో ఎంతటి దారుణానికైనా తెగించే విధంగా ఉన్నాడన్న విషయం కళ్ళకి కట్టినట్టు కనిపిస్తోంది. ఇలాంటి పెట్రోల్ బంకుల వల్ల ఇంకెందరు వినియోగదారులు మోసపోవాలో అంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెట్రోల్ బంక్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని వినియోగదారులకు ప్రజలకు తగిన న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆధ్వర్యంలో ఆదానీ మీటర్లు బిగించొద్దంటూ ఆందోళన



**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి** జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్లో ట్రూ అప్-ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలని,అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలని కొవ్వొత్తులతో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా, అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గండేటి నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు,కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తుందని మండపడ్డారు.మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని,స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మాట మార్చి గత పర్వత విధానాలను అమలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.విదేశీ,స్వదేశీ కార్పొరేట్లకు లాభాలను చేకూర్చి, ప్రజలపై భారాలను మోపేందుకే ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వరలక్ష్మి,గుమ్మడి పాదాలమ్మ, గోనాపు సాయి,పల్లిబోయిన లోవ ప్రసాద్,ఇంజుమల్ల అప్పలరాజు, కొంతం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**బద్వేలు టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి**



**బద్వేల్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం మరో సూపర్ సిక్స్ ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి పేర్కొన్నారు.మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా టికెట్ లేని ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని, మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదో ఒకటి చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించబడుతుంది అని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు.

## స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

**.సిపిఎం.**



**పోడూరు / ఆచంట, ఆగస్టు 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** నివాస గృహాల్లో మోసపూరితంగా అదాని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ ప్రజా వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలపై భారాలు వేసి ఆదాన్ని స్మార్ట్ మీటర్లు బిగింపు రద్దు చేయాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ ఆచంట కచేరి సెంటర్లో ధర్నా నిర్వహించి అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నీ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను తక్షణమే ఆపాలని ప్రూఫ్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ వినియోగదారులకు వేల రూపాయలు భారం పడుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యుత్ ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలిపూరిబుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, కుసుమే జయరాజు, బండి రంగారావు, నెక్కంటి కృష్ణ, కొండేటి సత్యనారాయణ, మన్నే బ్రహ్మయ్య, గంటి ఏడుకొండలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రాగుల విత్తనాలు పంపిణీ చేసిన ఏవో జోకా అమృత



**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలంలో బురదకోట, మెట్టుచింత గ్రామాల్లో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.2025- 26 జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ స్కీమ్ ద్వారా బురదకోట, గోకవరం రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న మెట్టుచింత గ్రామంలో గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై 1 ఎకరాకు 4 కేజీల రాగుల విత్తనాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేని రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో గ్రీవెన్స్ ద్వారా నమోదు చేసుకోవాలని అలాగే కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు రెవెన్యూ శాఖ ద్వారా తీసుకుని ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఆమె తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,రైతులు, వ్యవసాయ సిబ్బంది,వీహెచ్ఏ శంకర్,గణేష్ పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆధ్వర్యంలో ఆదానీ మీటర్లు బిగించొద్దంటూ ఆందోళన

**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్లో ట్రూ అప్-ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలని, అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలని కొవ్వొత్తులతో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా, అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గండేటి నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు,కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తుందని మండపడ్డారు.మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని,స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు





మాట మార్చి గత పర్వత విధానాలను అమలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు .విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు లాభాలను చేకూర్చి, ప్రజలపై భారాలను మోపేందుకే ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వరలక్ష్మి, గుమ్మడి పాదాలమ్మ, గోనాపు సాయి, పల్లిబోయిన లోవ ప్రసాద్ ఇంజుమల్ల అప్పలరాజు, కొంతం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డు ఆర్జె.డినికలిసి కాలేజీ సమస్యలు వివరించిన అనంతగిరి మండల జడ్పీ.టి.సి గంగరాజు.

**అనంతగిరి మండలం ఆగస్టు 5. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏజెన్సీ ప్రిన్సిపాల్లసమావేశానికి విచ్చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మజ్జి ఆదినారాయణ మంగళవారం కలిసి అనంతగిరిప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం. రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని.విద్యార్థుల అవస్థలు తదితర సమస్యలను అధికార దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా గిరిజన విద్యార్థులకు. విద్యార్థినిలకు వసతి సౌకర్యం లేకపోవడం వల్ల అనేక అవస్థలు పడుతున్నారని వసతి కోసం చుట్టాలు. బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారని.రూములు కూడా దొరకని పరిస్థితి అనంతగిరిలోఉందని.కష్టాలలో గిరిజన పిల్లలు విద్యను అభ్యసించవలసిన దుస్థితి ఏర్పడడంతో తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారని జడ్పిటి.సి గంగరాజు ఆర్జెడి దృష్టికి తీసుకెళ్లారుకాలేజీకి ప్రహరీ సౌకర్యం. వసతి గృహ సౌకర్యం కల్పించాలని.మంచినీటి సౌకర్యం కూడా



అంతంతమాత్రంగా ఉందని పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని జడ్పిటి.సి విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తానని ఆర్జెడి హామీ ఇచ్చినట్లు గంగరాజు ప్రజా జ్యోతి కి వివరించారు.జడ్పిటి.సి వెంట తెలుగుదేశం నాయకుడు ఆనంద్ ఉన్నారు.

# గుంతకల్లు నియోజకవర్గం నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏపీ ఎస్ ఎస్ డి సీ వారి సహకారం తో నిరుద్యోగ సమస్య ని తీర్చడానికి జాబ్ మేళా ను నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా గుంతకల్లు నియోజకవర్గం లోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత పాల్గొని తమ నైపుణ్యం తో ఉద్యోగం కోసం హాజరయ్యా రు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందు కు ఈ జాబ్ మేళా ను నిర్వహించడం జరిగింది అని, ఇక్కడికి 10కంపెనీ ల ప్రతినిధు లు వచ్చారు వారు కచ్చితంగా మా నియోజకవర్గం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు.అదే విదంగా ఎస్ కే పి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ మా విద్యార్థుల కు ప్రతి రోజూ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ని కోరగా స్పందించిన గుమ్మనూరు జయరాం కచ్చితంగా ప్రతి రోజూ కాలేజీ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించారు కల్పిస్తానని మాట ఇచ్చారు. అదే విదంగా కాలేజ్ విద్యార్థులు రోజూ రావడానికి 3కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది అని బస్సు కాలేజీ పరిసర ప్రాంతాల వద్దకు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ని కోరారు.ఈ కార్యక్రమం లో స్కిల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కేసి హరి, పత్తి హిమబిందు, మరియు కళాశాల సిబ్బంది. గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున




పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

– బద్వేల్ ఆర్డిఓ ఆఫీస్ ఎదుట జర్నలిస్టుల నిరసన

**బద్వేల్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి న్యూస్)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఏపియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ ఎదుట జర్నలిస్ట్ లు నిరసన తెలియజేసి అనంతరం ఏవో భారతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వెంకటేష్ ,కిషోర్ ,సుదర్శన్ రెడ్డి,జానీ లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయాలని కోరారు. అక్రిడేషన్ లు జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలు కోల్పోతున్నామన్నారు. జర్నలిస్ట్ లకు ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని పున: ప్రారంభించాలన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను, పట్టాలను వెంటనే మంజూరు చేయాలన్నారు.



అక్రిడేషన్ల కమిటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీ లయూని యన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడిపేందుకు వీలుగా పలు రాష్ట్రాలలో అమలవుతున్న పథకాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సానుకూల దృక్పథం పరిష్కరించే విధంగా




త్వరితగతిన సమస్యల పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మోహన్, రఘు శేఖర్, హుస్సేన్, నరసింహా, భాష మౌలాలి రహీమ్ ప్రసాద్, శివశంకర్, సుబ్బరాయుడు రాజు జ్యోతి రాజు తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డిపల్లిలో ఎన్డీఏ కూటమి ప్రచారం మరియు వైఎస్సార్సీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీకి చేరికలు.

**పులివెందుల ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం, నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి తరపున జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి మారెడ్డి లతా గారి గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించబడింది. అదే సమయంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు మరియు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డిప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డిప్పగారి మాధవి, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్రెడ్డి, జమ్మలమడుగు ఇన్ఛార్జ్ భూపేష్, మరియు పులివెందుల ఇన్ఛార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి పాలనలోనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మారెడ్డి లతా గారు గెలిస్తే, గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి మురళీరాజు నుంచి ఆర్థిక సాయం



**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రజలతో సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు మంగళవారం శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న స్థానిక యువకుడు దువ్వి సూరిబాబుని పరామర్శించిన మురళిరాజు ఆయన్ను ఓదార్చుతూ 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏ కష్టమైనా ఎదురైనా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రతి నిరుపేదకు అండగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని మురళిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి ఎంపీటీసీ సప్పా రాంబాబు, చల్లా సత్యప్రసాద్, అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్, తాటిపాక కృష్ణ, తూపాటి దుర్గ, ఉప్పల శ్రీను, పీతల శివ, సింగంపల్లి సత్తిబాబు, పాలిపు సత్తిబాబు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బెంగళూరు విశ్వవిద్యాలయం అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన డా బూసి వెంకటస్వామి.

**పోడూరు, ఆగస్టు 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) తెలుగు శాఖాధ్యక్షులు డా బూసి వెంకటస్వామి బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కె ఆశాజ్యోతి సాహిత్యం సమాలోచన




అనే రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో ఆచార్య కె.ఆశాజ్యోతి మాతంగి దివిటీ – పాత్రచిత్రణ అనే అంశంపై మంగళవారం పరిశోధనా పత్రం సమర్పించారు. అంతేగాకుండా మూడవ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇందుకుగాను సదస్సు సంచాలకులు,తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కె.ఆశాజ్యోతి డా బూసి వెంకటస్వామిని శాలువాతో సత్కరించి, మెమొంటోతో సత్కరించారు.ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డా బూసి వెంకటస్వామి ని కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి,వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ తదితర అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఏపూరి



**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామం దళితవాడలో అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను పరామర్శించిన బీసీ ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ మరియు మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాసరావు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఆరు ఇల్లులు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం చూసి కన్నీటితో ఉన్న వారిని చూసి చలించిపోయిన ఏపూరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నా సొంత గ్రామం నా కుటుంబ సభ్యులతో సమానం నేనెప్పుడూ మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఆరు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలిపోయారు పూర్తిగా నిరాశరాలైన నిరుపేద కుటుంబాలు రెక్కాడితే గాని డొక్కడిని పరిస్థితి అగ్ని ప్రమాదానికి గురైన వారిని తక్షణమే ప్రభుత్వ. ఆదుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి 5000/రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం నెలకి సరిపడా నిత్యవసర సరుకులు మరియు దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏపూరి సత్యా నారాయణ. గోళ్ళ సత్యనారాయణ మైరాల నాగేశ్వరావు గణేషుల చక్ర బాబు షేక్ సుబాన్ చెనుబోయిన నాగేశ్వరావు తంగెళ్ల ఆనందరావు కురెళ్ల భద్రరావు మరియు చిన్న శంకర్లపూడి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తుగ్గలి సబ్ స్టేషన్ ఎదుట వామపక్ష పార్టీలు సీపీఐ..సిపిఎం ఆందోళన స్మార్ట్ మీటర్లు బిగించకూడదని వామపక్ష పార్టీలు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట వామపక్ష పార్టీలు సీపీఐ..సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీల మండల కార్యదర్శిలు కామ్రేడ్స్ సయ్యద్ సుల్తాన్ మరియు కామ్రేడ్ శ్రీరాములు మరియు రైతు సంఘం నాయకులు.. ప్రజా సంఘాల నాయకులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు,కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తుందని మండపడ్డారు.మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని,స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మాట మార్చి గత పర్వత విధానాలను అమలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.విదేశీ,స్వదేశీ కార్పొరేట్లకు లాభాలను చేకూర్చి, ప్రజలపై భారాలను




మోపేందుకే ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించకూడదని పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ ఎదుట మెయిన్ రోడ్డు పై బైఠాయించి రహదారిని దిగ్బంధించి ఆందోళన నిర్వహించరూ ఈ కార్యక్రమంలో హనుమేష్, చదువుల కాశి, బాబు ,పీరా, హనుమంతు, మా భాష ,మద్దిలేటి, వినోద్ పాల్గొనడం జరిగింది...

# పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడిన డాక్టర్ దిలీప్ గుప్తా


**సుండుపల్లి ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామపంచాయతీలో టౌన్ లో నివాసముంటున్న సింధు 11 రోజుల పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడినట్లు తల్లి సింధు మంగళవారము తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 రోజుల బిడ్డకు స్థానం చేపిస్తుండగా నీరు నోట్లోకి పోయి ఊపిరితిత్తుల్లో వెళ్లిపోవడంతో బిడ్డకు ఊపిరాడక ప్రాణాపాయ స్థితిలో ఉంటే వెంటనే రాయవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ వారి నుంచి కాక సుండుపల్లెకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని సూచించినట్లు ఆమె తెలిపారు వెంటనే సుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నపిల్లల డాక్టర్ అయినాడాక్టర్ దిలీప్ తీసుకురావడం జరిగింది వెంటనే ఆయన స్పందించి వైద్యములో అందించడం జరిగింది పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడడం జరిగింది అని ఆమె తన బిడ్డ ప్రాణాలు కాపాడిన వారికి కృతజ్ఞతలు తెలియజేసింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫతఖానం ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు



ఫోటో డాక్టర్లలుకు కృతజ్ఞతలు బిడ్డ తల్లి సింధు దృశ్యం

# బాబు షూరిటీ మోసం గారంటీ కార్యక్రమంలో పాల్గొన్న యనమల కృష్ణుడు

**అన్నవరం ఆగస్టు 5 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** తొండంగి మండల అధ్యక్షుడు బత్తుల వీరబాబు మరియు రాష్ట్ర పంచాయతీ వింగ్ సెక్రటరీ కొయ్యా మురళీ కృష్ణ అధ్యక్షతన తొండంగి మండలం, పి ఇ చిన్నయ్య పాలెం గ్రామంలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో పూర్తి విఫలం చెందారని, రైతులను, మహిళలను, యువతను నమ్మించి మోసం చేశారని ప్రజలకు వివరిస్తున్న వైసీపీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపిలు నాగం గంగబాబు, పేకెటి హరి కృష్ణ, అడపా సురేష్, వెలిశెట్టి గిరి, పెరుమాళ్ళపురం ఎంపిటిసిలు బద్ది నూకరాజు, అంబుజాలపు అప్పలరాజు, ఉపసర్పంచ్ పెరుమాళ్ళ లోవరాజు, గంగిరి నాగేంద్ర, యజ్జల అన్నవరం, అంబుజాలపు సత్తిబాబు, కొయ్యా బుజ్జి, కోదాడ సర్పంచ్ బూర్తి నాని, వైసీపీ సీనియర్ నాయకులు పేకేటి హరికృష్ణ, పెంద్యాల బాబి,, అరిమిల్లి ఏసుబాబు, పారేపల్లి సురేష్, జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ అడపా సురేష్, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మురాలశెట్టి సత్యనారాయణ, మల్లవరపు అబ్రహాం మరియు పి ఈ చిన్నయపాలెం గ్రామ,ప్రెసిడెంట్ పసుపులేటి పద్మ విజయ, కొమ్మిరెడ్డి మాణిక్యం, వీసం జయరాం, సామిరెడ్డి వీరబాబు, వీసం దొరబాబు, గెడ్డమూరి సూరిబాబు, పసుపులేటి లచబాబు, ధూళిపూడి ఆంజనేయులు, వడ్డీ వెంకటరమణ, చింతలపూడి వెంకటరమణ, వర్ధనపు జాన్ ప్రకాష్, కొంగు బుజ్జి, వర్ధనపు ప్రజ్ఞ, ములికి గోవిందు,మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...





# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎమ్మెల్యేకు, తాసిల్దార్ ఏపీ యుడబ్ల్యూజే వినతి

**గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఏపియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు మరియు తాసిల్దార్ రమాదేవికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రఫిక్ మాట్లాడుతూ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయాల ని కోరారు. అక్రిడేషన్ లు జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలు కోల్పోతున్నా మన్నారు. జర్నలిస్ట్ లకు ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని పున: ప్రారంభించాలన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను, పట్టాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. అక్రిడేషన్ల కమిటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలయూని యన్లకు ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. జర్నలిస్టుల విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడిపేందుకు వీలుగా పలు రాష్ట్రాలలో అమలవుతున్న పథకాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నా రు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సానుకూల దృక్పథం పరిష్కరించే విధంగా త్వరితగతిన సమస్యల పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడ బ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి

– ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వై రాజేష్

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిరంతరం పోరాట పటిమతో ఉద్యోగుల డిమాండ్స్ కొరకు రాజీలేని పోరాటం చేస్తూ ఉద్యోగుల హక్కులే లక్ష్యంగా ఉద్యోగులకు బకాయిగా ఉన్న 30 వేల కోట్ల రూపాయలు, పి.ఆర్.సి , ఐ .ఆర్,, డి. ఏ, సరెండర్ లీవ్స్ , ప్రధానమైన డిమాండ్స్ కొరకు ఏపి.జి.ఈ. ఏ రాష్ట్ర అధ్యక్షులు కె. ఆర్.సూర్యనారాయణ ఉద్యోగుల కోసం ప్రభుత్వంతో సమస్యల పై పోరాటం చేస్తూ... ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగుల కొరకు చేపట్టారు. ఆ కార్యక్రమమే “రండి – టి...తాగుతూ మాట్లాడుకుందాం. ఈ కార్యక్రమాన్ని మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావాల్సిన 31000 కోట్ల బకాయిలు ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి ఎంత చెల్లించాలి, ఎంత అనేది సర్వీస్ రిజిస్టర్ లో డి.డి. ఓ ద్వారా పొందుపరిచారో ఆ ఉద్యోగికి బాండ్స్ రూపంలో ఎప్పుడు చెల్లిస్తారని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి , ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ రేటుకు చెల్లించమని ఒక వీడియో రూపంలో ఉద్యోగుల ముందుకు ఉంచారు. ఈ విషయం ప్రతి ఉద్యోగికి చేరే విధంగా రేపటి నుండి మిగతా ఉద్యోగులకు చేరవేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొందూరు సమితి అధ్యక్షులు వై రాజేష్, ప్రధాన కార్యదర్శి, జి.భాస్కర రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ పట్నాన సంతోష్ , వైస్ ప్రెసిడెంట్ సునీల్ రాజ్ కుమార్ పండా , ఇతర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ బీమా డబ్బులు నేనే చెల్లిస్తాను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

**గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్త డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక ఏపీయుడబ్ల్యూజే యూనియన్ నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని కలిసి ఆరు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కు భీమ 1250 రూపాయలు నేనే చెల్లించి హెల్త్ స్కీమ్ లో ఎదురవుతు న్న సమస్యలను తీరుస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఏపీయుడబ్ల్యూజే ఫ్రెంట్ అండ్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రజల దాహార్తి తీర్చిన మండిపల్లి



**సంబేపల్లి ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** సంబేపల్లి మండలం లోని నారాయణ రెడ్డి పల్లి గ్రామం, ముద్దినేని వడ్డిపల్లి లో గ్రామ ప్రజల ప్రజల దాహార్తి తీర్చడానికి నూతన బోరును ప్రారంభించిన టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” గారు.... అనంతరం గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ సమస్యల గురించి చర్చించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.... ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మండిపల్లికి ప్రత్యేకంగా ధన్యవాదములుతెలియజేశారు

## ఒంటిమిట్టలో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి గారికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు

**జడ్పిటిసి ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించండి మంత్రి మండిపల్లి**



**ఒంటిమిట్ట ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కడప జిల్లా,ఒంటిమిట్ట లో జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యం లో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని పర్యవేక్షణ బాధ్యతలలో భాగంగా ఒంటిమిట్టలో నామినేషన్లు వేసిన పలువురు అభ్యర్థులతో మాట్లాడి, వారి నామినేషన్ విత్ డ్రా చేసుకొని టిడిపి అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు, ఒంటిమిట్ట మండల నాయకుడు నరసయ్య సర్పంచులు, ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీలో చేరిక

**పెన్నా పేరూరు గ్రామస్తులు మంత్రి మండిపల్లి గారి సమక్షంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక**



**ఒంటిమిట్ట ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** మంగళవారం రోజు మధ్యాహ్నం కడప జిల్లా,ఒంటిమిట్ట లో జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యం లో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని పర్యవేక్షణ బాధ్యతలలో భాగంగా ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామంలో మంత్రిగారు మరియు రాజంపేట పరిశీలకులు పర్యటించినారు, తర్వాత పలువురు ప్రజా ప్రతినిధులు మరియు 100 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టిడిపిలో చేరారు. జడ్పిటిసి ఉప ఎన్నిక టిడిపి అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు, టిడిపి నాయకుడు పోలు సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట మండల నాయకుడు నరసయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రచారంలో ఫ్యాను జోరు...

**ఫ్యాను గుర్తుకే మన ఓటు...**

**ఒంటిమిట్ట జెడ్ పి టి సి ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి**



**ఒంటిమిట్ట ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల ఆత్మీయ, ఆదరాభిమానాలు మధ్య ఒంటిమిట్ట మండలంలోని గంగపేరూరు, ఇబ్రహీంపేట లలో జోరుగా ఇంటింటి ప్రచారం వైఎస్ఆర్ సిపి నేతలకు మంగళ హారతులు తో స్వాగతం పలుకుతూ విజయం వరించాలని ఆశీర్వదిస్తూ బ్రహ్మరథం పడుతున్న గంగపేరూరు ఇబ్రహీంపేట జెడ్ పి టి సి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి తో కలసి ప్రచారంలో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, బద్వేలు ఎంఎల్ఏ డా సుధ, ఎం ఎల్ సి గోవింద రెడ్డి తదితరులు

## సి.ఐ.టి.యు మండల కమిటీ కన్వీనర్ గా సి.హెచ్ కళావతి.

**కోకన్వీనర్ గా కిల్లో సోమేశ్ ఏకగ్రీవ ఎన్నిక.**



**అనంతగిరి మండలం. ఆగస్టు 5. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి గిరిజన సంఘం కార్యాలయంలో మంగళవారం నాడు సి.ఐ.టి.యు మండల జనరల్ బాడీ సమావేశం సి.ఐ.టి.యు నాయకురాలు పి.మంజుల అధ్యక్షతన జరిగింది ప్రతినిధుల తీర్మానం ప్రకారం సిఐటియు మండల కమిటీ కన్వీనర్ గా సి.హెచ్ కళావతి. కోకన్వీనర్ గా కిల్లో సోమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రతినిధులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి గంగరాజు సి.ఐ.టి.యు నాయకులు కిలో మోసియా. తదితర నాయకులు హాజరయ్యారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com